VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు 6 నయాపైసలు రిజిస్టరు నెం A 193

# విశాలాంధ్ర

స. పుటి 6 ★ విజయవాడ బుధవారం ఆశ్వయుజం 17-1879 [అక్టోబరు 9-1957] ★ సంచిక 187

### కేరళలో డాక్టర్లు, నర్సుల జీతాలు పెంచడానికి ఆలోచన

తిరువనంతపురం, అక్టోబరు 8

కేరళ ప్రభుత్వ సర్వీసులో వున్న డాక్టర్ల, నర్సుల జీతాలను పెంచే విషయం ప్రభుత్వ పరిశీలనలో వుందని, ఆరోగ్య మంత్రి డాక్టర్ ఎ. ఆర్. మీనన్ నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

### బాంబర్లను మ్యూజియంలకు తరలించవలసిన దశ

మాస్కో, అక్టోబరు 8

ఫైటర్, బాంబర్ విమానాలను మ్యూజియములకు తరలించవలసిన దశలో ప్రపంచం ప్రవేశిస్తున్నదని, రాకెట్లు రాబడమే అందుకు కారణమని నికిటా క్రుశ్చేవ్ నిన్నరాత్రి తూర్పు జర్మన్ రాయబార కార్యాలయం వారు సమావేశ సందర్భంలో ప్రసంగిస్తూ అన్నారు.

# తుంగభద్రప్రాజెక్టు సమస్యలపై ఆంధ్ర-మైసూరు ఒప్పందం

## శ్రీ నిజలింగప్పతో జరిపిన సంప్రతింపులపై శ్రీ సంజీవరెడ్డి ప్రకటన

### విద్యుచ్ఛక్తి ఉత్పత్తిలో 75 వంతులు ఆంధ్రకు కేటాయింపు

['విశాలాంధ్ర' విలేఖరి]

హైద్రాబాద్, అక్టోబరు 8

తుంగభద్ర జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తి పంపిణీ విషయంలోను, రాజోలిబండ ప్రాజెక్టు నిర్మాణం విషయంలోను, ఎడమకాలువ, హైలెవెల్ కాలువల నిర్మాణం విషయంలోను ఆంధ్ర - మైసూరు ప్రభుత్వాలు ఒక ఒప్పందానికి వచ్చాయని శ్రీ సంజీవరెడ్డిగారు నేడిక్కడ ప్రకటించారు.

తుంగభద్ర ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ సమస్యల గురించి ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పగారితో చర్చించి, నేడిక్కడకు తిరిగివచ్చారు. ఇక్కడకు తిరిగి వచ్చిన వెంటనే శ్రీ సంజీవరెడ్డిగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ సమస్యలన్నీ సంతృప్తికరంగా పరిష్కారమైనట్లు చెప్పారు.

రాజోలిబండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయటానికి మైసూరు ప్రభుత్వం అంగీకరించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే పూర్తిచేస్తాం. రాయచూర్‌లోని ఒక గ్రామం మునిగిపోయే ప్రమాదం వున్నందున రాజోలింకొండ ప్రాజెక్టు నిర్మాణం మైసూరు ప్రభుత్వం అభ్యంతరం తెల్పినందువల్ల ఆ నిర్మాణం మధ్యలో ఆగిపోయిందని శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు.

ఆ గ్రామంలోని పేదప్రజలకు వసతి చూపించటానికి ఆంధ్ర ప్రభుత్వం అంగీకరించిందన్నారు.

ఈ ప్రాజెక్టుక్రింద లక్ష ఎకరాల భూమి సాగు అవుతుందనీ, వచ్చే నాటులతరువులో పంటకాలువలకు నీళ్ళుకడుతుతానికూడా శ్రీ సంజీవరెడ్డిగారు వెల్లడించారు.

తుంగభద్ర ఎడమకాలువ విషయంలో మైసూరుప్రభుత్వం లోగడ హైద్రాబాద్ ప్రభుత్వానికి యిచ్చిన హామీలన్నింటినీ తాము పాటించగలమని శ్రీ నిజలింగప్ప లేఖతో చెప్పారని ఆంధ్ర ముఖ్యమంత్రి అన్నారు. గద్వాల్, అలంపూర్ తాలూకాలలోని భూములు కూడా ఈ కాలువ క్రింద సాగుకావటానికి వీలుగా ఈ కాలువ నిర్మాణంసాగించాలని ఆంధ్ర ప్రభుత్వం కోరుతున్నదన్నారు. అలాగే హైద్రాబాద్ నగరానికి తుంగభద్ర జలవిద్యుత్ కేంద్రంనుంచి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలని కూడా కోరుతున్నదన్నారు.

#### హైలెవెల్ కెనాల్ నిర్మాణం

హైలెవెల్ కెనాల్ నిర్మాణానికి ఉభయ ప్రభుత్వాలు వెంటనే ఉపక్రమించగలవనీ, ఈ సంవత్సరం మైసూరు ప్రభుత్వం ఈ కాలువ నిర్మాణానికి 50 లక్షల రూపాయలను, ఆంధ్ర ప్రభుత్వం 45 లక్షల రూపాయలను కేటాయించాయని శ్రీ సంజీవరెడ్డిగారు తెలిపారు. ఆంధ్రప్రభుత్వం ఈ కాలువ నిర్మాణానికి వచ్చే సంవత్సరం 2 లక్షలను, ఆ పైచంవత్సరం మూడు లక్షలను బడ్జెట్‌లో కేటాయిస్తుందన్నారు.

ఈ కాలువ నిర్మాణానికి మొత్తం 11 కోట్లు ఖర్చు అవుతుంది.

తుంగభద్ర వర్క్‌షాపును ఇక మీదట వ్యాపార ప్రాతిపదికపైన నడపాలని ఉభయప్రభుత్వాలు అంగీకరించినట్లు శ్రీ సంజీవరెడ్డిగారు తెలియజేశారు.

ఈ వర్క్‌షాపును కార్పొరేషన్‌గా మార్చితే బాగుంటుందని తాను అభిప్రాయపడుతున్నట్లుఆయన చెప్పారు.

తుంగభద్ర జలవిద్యుత్ కేంద్రంలో తయారయ్యే విద్యుచ్ఛక్తిలో నూటికి 75 వంతులు ఆంధ్రకు, 25 వంతులు మైసూరుకు పంపిణీ చేయటానికి మైసూరు ప్రభుత్వం కూడా అంగీకరించినదని శ్రీ సంజీవరెడ్డిగారు తెలిపారు.

### రామనాథపురం కలహాలు

#### 40 మంది మరణం: మూడువేల గృహాల దహనం

మధురై, అక్టోబరు 7

ఇటీవల మద్రాసురాష్ట్రంలో రామనాథపురంజిల్లాలో జరిగిన కుల కలహాలలోను, ఆ సందర్భంలోనే పోలీసులు జరిపిన తుపాకి కాల్పుల లోను మొత్తం 40 మంది దుర్మరణం పాలయ్యారని కేంద్ర హోమ్ శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. దాతార్ నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు. కలహాలు ప్రజ్వరిల్లిన ప్రాంతాలలో పర్యటించిన పిమ్మట శ్రీ దాతార్ నేడిక్కడకువచ్చారు.

పోలీసు కాల్పులలో చనిపోయిన 14 మందిలోను పదముగ్గురు లేవాళ్లనీ, ఒక్కడు హరిజనుడనీ ఆయన తెలిపారు. పోతే, కులకలహాలలో చనిపోయిన 26 గురిలో 8 మంది తేవార్లు, 18 మంగి హరిజనులు కలరన్నారు.

ఈ సందర్భంలో వందమందిదాకా గాయపడ్డారని ఆయన చెప్పారు.

#### గృహదహనాలు

ఈ కలహాల సందర్భంలో జరిగిన గృహదహనాలను గురించి ఆయన ఈ క్రింది వివరాలు అందజేశారు.

మొత్తం 122 గ్రామాలలో 2879 గృహాలు తగలబడిపోయినవి. వాటిలో హెచ్చు భాగం పూరి పాకలు. తగలబడిపోయిన గృహాలలో 1781 యిళ్ళు హరిజనులవి, 108 ఇళ్ళు తేవార్లవి, 42 యిళ్ళు ఇతర కులాలవారివి అని శ్రీ దాతార్ వివరించారు.

### మొత్తం 120 ఉపగ్రహాలు వదలడానికి సన్నాహం

బెల్‌ఫాస్ట్, అక్టోబరు 7

అంతర్జాతీయ భూ భౌతిక సంవత్సరంలో సోవియట్ 120 ఉపగ్రహాలను వదలబోతుందని, క్వీన్స్ యూనివర్సిటీలో ఏరోనాటికల్ ఇంజనీరింగ్ బోధిస్తున్న లెరన్స్‌నాన్ బీల్ వెల్లడించారు. బ్రిటన్ సందర్శిస్తున్న రష్యన్ శాస్త్రజ్ఞులు ఈ విషయం చెప్పారన్నారు.

కొన్ని సైబీరియానుంచి ఆర్కటిక్ నుంచి వదలిపెడతాయి. మరికొన్ని వచ్చేఏడు అంటార్కిటిక్‌లో రష్యా స్థాపించిన స్థావరంనుండి వదలిపెడతారు.

ఆకాశంలోకి వదలిపెట్టిన ఉపగ్రహాలను తిరిగి నేలమీదికి దించే మార్గాలపై రష్యన్ శాస్త్రజ్ఞులు కృషి చేస్తున్నారని కూడా ఆయన వెల్లడించారు. భారీరకం బ్యాటరీలను అమర్చినందువల్లనే ప్రస్తుత ఉపగ్రహం, బరువు హెచ్చుగా వుందని, ఆయన చెప్పారు.

భూమిమీదకు దిగి వచ్చేటప్పుడు ఉపగ్రహం కాలిపోతుందని చెబుతూ ఆయన ఇలా అన్నారు: "ఉపగ్రహం ఉక్కుతో తయారై వున్నట్లయితే, తేలిగ్గా కరిగిపోతుంది. 40 మైళ్ళ ఎత్తున దానివేడి 8 వేల డిగ్రీలుంటుంది. ఇది ఉక్కు కరగే వేడికన్నా 500 డిగ్రీలు హెచ్చు.

"దాని ఉపగ్రహం పేలిపోవడం చూడ ముచ్చటగా వుంటుంది. నక్షత్రాలు రాలి పోతున్నట్లు కనబడుతుంది."

### బీహారులో కాటక పరిస్థితులు

#### వర్షాభావంవల్ల రాష్ట్రమంతటా పంటలు నాశనమైనట్లు వార్త

పాట్నా, అక్టోబరు 7

బీహారురాష్ట్రంలో వర్షాభావంవల్ల పంటలు పూర్తిగా నాశనమై కాటకం ప్రమాదం ఏర్పడింది.

బీహారులోని 17 జిల్లాలలోను సంభవిస్తున్నదనీ, యుద్ధపరిస్థితులలో ఎక్కడా కూడా గత పదిహేనురోజులుగా వర్షపు చినుకులు పడటంలేదు. ఈ రోజులలో వర్షాలు కురవకపోతే, పంటలపూర్తిగా నాశనమైపోతాయి.

వచ్చే మూడు రోజులలో వర్షాలు పడితే, పంటలు కాస్తోకూస్తో పండే అవకాశం వుంటుందనీ, లేకపోతే సర్వనాశనం తప్పదనీ రైతులు అంటున్నారు. ముఖ్యంగా దర్భాంగా జిల్లాలో పరిస్థితి మరీ విషమంగావుంది.

వర్షాభావంవల్ల కాటకం ముంచుకొచ్చే ప్రమాదం ఆసన్నమవుతున్నది. కనుక దానిని ఎదుర్కోటానికి సన్నద్ధం కావాలని రెవెన్యూమంత్రి పండిత వినోదనందఝా నిన్న ఇక్కడ 200మంది హాజరైన గ్రామపంచాయితీ కార్యవర్గ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

గయలో జరిగిన ఒక సభలో రాష్ట్ర ఆహార ఉపమంత్రి శ్రీ లలితేశ్వరప్రసాద్ సాహి ప్రసంగిస్తూ బహారులో కనీవినీఎరుగని ఉపద్రవం వచ్చే ప్రభుత్వం ఈ ఉపద్రవాన్ని ఎదుర్కొంటుందనీ చెప్పారు.

గయలో అనేక మందలమంది రైతులు నిన్న పెద్దప్రదర్శన జరిపారు. ప్రభుత్వం తన విద్యుచ్ఛక్తరర్మాన్ని నిర్వర్తించటంలేదని ఆరోపిస్తూ నినాదాలిచ్చారు.

### నెహ్రూకు గౌరవ డాక్టరేట్ పట్టా

#### టోకియో యూనివర్సిటీచే ప్రదానం

టోకియో, అక్టోబరు 7

టోకియోలోని వసేదా, కీయో యూనివర్సిటీలు ప్రధాని నెహ్రూకు నేడు "డాక్టర్ ఆఫ్ లా" గౌరవ బిరుదాన్ని ప్రదానం చేశాయి.

"నెహ్రూ భారతదేశానికి మాత్రమే చెందరు. అస్థిర ప్రపంచంలో సుస్థిర శాంతికోసం ఆయన చేస్తున్న కృషికి మానవజాతియావత్తూ జోహార్లు అర్పిస్తుంది" అని బిరుదు ప్రదానంచేస్తూ వసేదాయూనివర్సిటీ అధ్యక్షులు అన్నారు. ఈ మాటలకు 20 వేలమంది విద్యార్థులు హర్షధ్వానాలు చేశారు.

"నవఆసియానూ, నవప్రపంచాన్ని మీరు నిర్మిస్తున్నారు. హైడ్రోజన్ బాంబు సవాలును దృష్టిలో పెట్టుకుని, మీరు శాంతికోసం కృషి చేయాలి" అని నెహ్రూ విద్యార్థుల నద్దేశించి చెప్పారు.

"విద్వేషం, విద్వేషాన్ని కాని తెస్తుంది. స్నేహ సహకారాల ద్వారా శాంతిని సాధించవచ్చు" అని కూడా ఆయన అన్నారు.

టోకియో గౌరవ పౌరసత్వాన్ని కూడా నెహ్రూ స్వీకరించారు. ఇందుకు చిహ్నంగా, టోకియో గవర్నర్ నెహ్రూకు ఒక బంగారు కాశాన్ని బహూకరించారు.

టోకియో యూనివర్సిటీని, జంతు ప్రదర్శనశాలను కూడా నెహ్రూ తిలకించారు. భారత ప్రధాని జపాన్ పిల్లలకు బహూకరించిన ఏనుగు ఈ ప్రదర్శనశాలలోనే వుంది.

### యుగోస్లావియాలో 8 రోజులపాటు రుషికోవ్ పర్యటన

బెల్‌గ్రేడ్, అక్టోబరు 7

సోవియట్ రక్షణమంత్రి మార్షల్ రుషికోవ్ రేపు సోవియట్ నౌకలో యుగోస్లావ్ రేవు పోడ్ చేయతారు. ఆయన యుగోస్లావియాలో 8 రోజుల పాటు వుంటారు.

బెల్‌గ్రేడ్‌లో ప్రభుత్వం రుషికోవ్‌కి విందుచేస్తుంది. అవాలాలో యుగోస్లావ్ వీరుల సమాధి వద్ద ఆయన పుష్పాంజలి ఘటిస్తారు. సైనిక స్థావరాలను సందర్శిస్తారు.

### 'బ్యాంకులను జాతీయం చేయడం చాలాఅవసరం'

#### ప్రజాసోషలిస్టుపార్టీ నాయకుడు డాక్టర్ కె. బి. మీనన్ ప్రసంగం

త్రిచూర్, అక్టోబరు 7

దేశంలో బ్యాంకులన్నింటినీ జాతీయం చేయాలని కేరళ ప్రజాసోషలిస్టు నాయకుడు, పార్లమెంటు సభ్యుడు డాక్టర్ కె. బి. మీనన్ నేడిక్కడ అఖిలకేరళ బ్యాంకు ఉద్యోగుల సదస్సులో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ఇక్కడ రెండు రోజులపాటు జరుగుతున్న ఈ సదస్సులో మలబారు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ భాస్కర పణిక్కర్, రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ ఎన్. శ్రీకంఠన్ నాయర్‌గార్లుకూడా ప్రసంగించారు.

డాక్టరు కె. బి. మీనన్ తన ప్రసంగంలో ఇంకా ఇలా వివరించారు:

ముఖ్యంగా కేరళలో చిల్లరమల్లర బ్యాంకులు అనేకం వున్నందువల్ల వీటి పరిస్థితి చాలా అధ్వాన్నంగా వుంది. అందుచేత కేరళలో బ్యాంకులను జాతీయం చేయవలసిన అవసరం మరింత ఎక్కువగావుంది.

కేరళలోను, అలాగే మొత్తం దేశమంతటా కూడా బ్యాంకులను జాతీయం చేసినప్పుడే బ్యాంకింగ్ పరిశ్రమలోని సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించ వీలవుతుందని ఆయన వివరించారు.

#### త్రైపాక్షిక సమావేశం ఏర్పాటులో జాప్యం

కేరళలోని బ్యాంకు ఉద్యోగులకు సంబంధించిన వివిధ సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించే నిమిత్తం త్రైపాక్షిక సమావేశాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని కేరళ బ్యాంకు ఉద్యోగులసంఘం చాలకాలం క్రితమే కోరినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు అలాంటి సమావేశాన్ని ఏర్పాటు చేయలేదని విమర్శిస్తూ ఈ సదస్సులో ఒక తీర్మానం చేశారు.

కనీస వేతనాలను బ్యాంకు యజమానులు తక్షణం అమలుజరిపేటట్లు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆ తీర్మానంలో కోరారు. సామరస్య పూర్వకంగా సమస్యలు పరిష్కారం కాకపోతే, ప్రత్యక్షచర్యకు బ్యాంకు ఉద్యోగులు సన్నద్ధం కావలసి వుంటుందని హెచ్చరించారు.

అధిక వేతనాలకోసం పశ్చిమ బెంగాల్‌లోని పదివేలమంది బ్యాంకు ఉద్యోగులు గత 21 రోజులుగా సాగిస్తున్న వీరోచిత సమ్మె పోరాటాన్ని బలపర్చుతూ మరో తీర్మానం ఆమోదించారు.

### నిరస్త్రీకరణపై పశ్చిమరాజ్యాల తీర్మానం

#### రాకెట్లకు కూడా వర్తించేట్లు సవరణ

న్యూయార్క్, అక్టోబరు 7

విశ్వాంతరాళంలో తిరిగే రాకెట్ సాధనాలకుకూడా వర్తించేట్లు పశ్చిమ రాజ్యాలు తమ నిరాయుధీకరణ తీర్మానాన్ని సవరించాయని, అభిజ్ఞవర్గాల వారు నేడు తెలియజేశారు.

బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి, కెనడానిపుణులు సుదీర్ఘంగా ఆలోచించి ఈ సవరణలు పెట్టాలని నిశ్చయించారట. సోవియట్ శాస్త్రజ్ఞులు ఉపగ్రహ ప్రయోగంలో సాధించిన విజయాన్ని గురించి వీరు ఆలోచించారట.

అంతకుముందు అమెరికా ప్రతినిధి హెన్రీ కాబట్ లాడ్జ్, దక్షిణఅమెరికా ప్రతినిధులతో ఈ విషయం చర్చించారు.

జనరల్ అసెంబ్లీ రాజకీయసంఘం రేపు సమావేశమై అజెండాలో వీటి ముందు వ్యాసాలాలో నిర్ణయించే టప్పుడు, పశ్చిమ రాజ్యాలవారు తమ తీర్మానాన్ని ప్రతిపాదించవచ్చు

అట్లాంటిక్ కూటమి, ఆగ్నేయాసియా కూటమి, బాగ్దాద్ కూటమి దక్షిణఅమెరికా దేశాలు లిపి, 45 వున్నవని అందుచేత 82 మంది సభ్యులున్న రాజకీయసంఘంలో తమకు మెజారిటీ వస్తుందని అమెరికా ఆశిస్తున్నది. అయితే జనరల్ అసెంబ్లీలో తీర్మానం ఆమోదం పొందడానికి మూడింట రెండువంతుల మెజారిటీ అవసరం.

### నెహ్రూకు జపాన్ చక్రవర్తి విందు

టోకియో, అక్టోబరు 7

జపాన్ చక్రవర్తులు సాంప్రదాయ సిద్ధంగా ఉపయోగించే కోవండిలో జపాన్ ప్రధాని నెహ్రూ నేడు కుమార్తె సమేతంగా చక్రవర్తి ప్రాసాదానికి వెళ్ళారు. వీరు వెళ్ళేదారిలో మూడుమైళ్ళ పొడవునా వేలాది జనం నిలబడి హర్షధ్వానాలు చేశారు.

రాజ ప్రాసాదంలో చక్రవర్తి దంపతులు నెహ్రూకు విందునకు విందు చేశారు. జపాన్ ప్రధాని దంపతులు, విదేశాంగమంత్రి ఫుజియామా, భారత రాయబారి సి. ఎస్. ఝా మున్నగు వారు ఈ విందులో పాల్గొన్నారు.

నెహ్రూ గౌరవార్థం భారత రాయబారి వేసే విందువేళకు ఈ విందుకు ఇరవై నాలుగుమంది అతిథులు హాజరైనారు. వీరందరికి భారతీయ వంటకాలువడ్డన చేశారు.

ఆ తర్వాతి, జపాన్ ప్రధాని కి నెహ్రూకు తన స్వగృహంలో విందు చేశారు. 550 ఏళ్ళనాటి సామురాయి కృపాణాన్ని నెహ్రూకు బహూకరించారు.

### ఒరిస్సాలో మద్యపాన నిషేధానికి స్వస్తి

#### నెల రోజులలో సంభవం

కటక్, అక్టోబరు 7

కోరాపుట్ జిల్లా మినహా, ఒరిస్సాలోని మిగతా జిల్లాలన్నింటిలోను మద్య నిషేధాన్ని నెలరోజులలో రద్దు చేయ బోతున్నారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

మద్యనిషేధం అమలు జరపటంలో ప్రజలు ప్రభుత్వంతో సహకరించటం లేదు. కనుక మద్యనిషేధం సరిగా అమలుజరగటంలేదు. పైగా ప్రభుత్వ రాబడి తగ్గడమేకాక, ఈ నిషేధాన్ని అమలు జరపటానికి ప్రభుత్వం ఎంతో డబ్బు వ్యయపర్చవలసి వస్తున్నది. ఈ కారణాలన్నింటివల్ల మద్యనిషేధాన్ని రద్దుచేయాలని ఒరిస్సా ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తోంది.

రెండో పంచవర్ష ప్రణాళికను జయప్రదంగా అమలు జరపటానికి ఈ వ్యయ తప్పనిసరి అవుతుందని మంత్రివర్గం అభిప్రాయపడుతున్నదట.

అక్టోబరు 12వ తేదీన సమావేశం కాబోతున్న ఒరిస్సా కాంగ్రెసు సంఘం ఈ సమస్యను చర్చిస్తుంది.

పదేళ్ళ క్రితం మొదట పూరీ జిల్లాలో మద్య నిషేధం అమలు జరిపారు. తరువాత కటక్, బలాసపూర్, గంజాం, కోరాపుట్ జిల్లాలకు దానిని విస్తరింపజేశారు.

### రష్యాకి ధేబర్ జేజేలు

అహమ్మదాబాదు, అక్టోబరు 7

అంతరాళంలోకి కృత్రిమ ఉపగ్రహాన్ని పంపి విజ్ఞానశాస్త్రాన్ని వికసింపజేసిన సోవియట్ రష్యాకి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ధేబర్ నేడు జేజేలు చెప్పారు. రష్యన్ శాస్త్రజ్ఞులను చూసి భారతశాస్త్రజ్ఞులు కూడా ఉత్సాహం పొందాలని ఆయన అన్నారు.

శ్రీ ధేబర్ నేడిక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ సోవియట్ ప్రజలు గత 40 సంవత్సరాలలో సాధించిన శీఘ్ర పరంపరాభివృద్ధి "మానవ నిర్మిత చిన్నారి చందమామ" చక్కని నిదర్శనమని చెప్పారు.

అలిండియా రేడియోవారు కొత్తగా ప్రారంభించిన "వివిధ భారతి" కార్యక్రమాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని ద్రవిడ మున్నేత్ర కజగం కోరుతోంది.

### 'బ్రిటను, అమెరికాల ఆటలు సాగవు'

#### కాశ్మీర్ సమస్యపై కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ పంత్ విస్పష్ట ప్రకటన

శ్రీనగర్, అక్టోబరు 7

అమెరికా, బ్రిటను వంటి విదేశాల పన్నాగాలకు, ప్రయోజనాలకు అనువుగా కాశ్మీరు భవిష్యత్తును తిరిగి రచ్చకీడ్చటానికి భారతదేశం అంగీకరించబోదని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ నేడిక్కడ స్పష్టంచేశారు.

జాతీయ మహాసభ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ పండిత గోవిందవల్లభపంత్ ఇలా అన్నారు:

కాశ్మీరులో జనవాక్యం ఏర్పాటు చేయించవలసిందిగా బ్రిటన్, అమెరికా దేశాలపై పాకిస్తాన్ ఒత్తిడి తెస్తోంది.

అయితే, కాశ్మీరు ప్రజలు కాశ్మీరు భవిష్యత్తును వీళ్ళదో తేల్చివేశారు. కాశ్మీరుప్రజల నిర్ణయానికి ఇక తిరుగు లేదు. దానిని మార్చటం ఎవరితరం కాదు. బ్రిటను, అమెరికాల వంటి విదేశాల పన్నాగాలకు, ప్రయోజనాలకు వీలుగా కాశ్మీరు భవిష్యత్తును తిరిగి రచ్చకీడ్చడానికి భారతదేశం అనుమతించబోదు.

పాకిస్తాన్ అవతరించినప్పటికీ, ఆ దేశంలో ఇంతవరకు ఎన్నికలు జరగలేదు. అలాంటి పాకిస్తాన్ కాశ్మీరులో జనవాక్యం ఏర్పాటు చేయాలని పట్టుపట్టటం కేవలం హాస్యాస్పదం. పాకిస్తాన్ అభిలాషలన్నీ తరాలతరబడి తపస్సు చేసినా నెరవేరబోదని శ్రీ పంత్ చెప్పారు.

కాశ్మీర్ సమస్య:

### పాకిస్తాన్‌కే అమెరికా మద్దతు: లాహోర్‌లో అమెరికా రాయబారి ప్రకటన

లాహోర్, అక్టోబరు 7

కాశ్మీర్ సమస్య జనరల్ అసెంబ్లీలో చర్చకువచ్చినట్లయితే, భద్రతా సమితిలో అమెరికా ఏవైఖరి అవలంబిస్తూ వచ్చిందో జనరల్ అసెంబ్లీలో కూడా అదే వైఖరి అవలంబిస్తుందని, పాకిస్తాన్‌లో అమెరికా రాయబారి జేమ్స్ లాంగ్లీ, నేడిక్కడ చెప్పారు.

"భద్రతా సమితిలో మేము పాకిస్తాన్‌ను బలపరుస్తూ వచ్చాం. జనరల్ అసెంబ్లీలో కూడా పాకిస్తాన్‌ను బలపరుస్తాం" అని ఆయన అన్నారు.

బాగ్దాద్ కూటమిలో అమెరికా క్రమంగా సంబంధాలు పెంపొందింపజేస్తున్నదని కూడా ఆయన వివరించారు.

హేవిళంబి నామ సంవత్సర
చాంద్రమాన ఆశ్వయుజబహుళ
పాడ్యమి 5 - 09
రేవతి 18 - 59

విశాలాంధ్ర

బుధవారం 9-10-57
17 ఆశ్వయుజం 1879

## నీటికొరత

రాయలసీమ ప్రాంతంలో ప్రధానమైన నీటివనరు కడప-కర్నూలు కాలువ. ఈ కాలువ సప్లయిచేసే నీటితో కడప జిల్లాలో 50 వేల ఎకరాలభూమి సాగవుతున్నది. ఈ సంవత్సరం ఈ కాలువలోకి సకాలంలో నీరువదలక అధికారులు ఆలస్యం చేసినందున, కడప జిల్లాలో పెక్కు ప్రాంతాలలో పంటలు నష్టపోతున్నట్లు ఆందోళన కరమైన వార్తలు వస్తున్నాయి.

ప్రతిసంవత్సరం జూన్ 15వ తేదీకి కాలువలో నీరు వదిలేవారు. అలాంటిది ఈ సంవత్సరం జూలై మూడవ వారంలో అనగా, ఒక నెల రోజులు తర్వాతగాని నీరు వదలలేదు. అప్పుడైనా తగినంత నీరు సప్లయి అయిందా అంటే అదీ లేదు. సప్లయి అయిన కొద్దిపాటి నీరు కాలువ మొగలోని గ్రామాల భూములను తడపటానికే సరిపోయింది ఫలితంగా కడప, ప్రొద్దుటూరు తాలూకాలలో వేలాది ఎకరాల వరి పంట దెబ్బతినే ప్రమాదం ఏర్పడ్డది.

నీటిఎద్దడి రాయలసీమ ప్రాంతంలో మాత్రమే కాక ఇతర ప్రాంతాలలో కూడా ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. కృష్ణా జిల్లాలో విజయవాడ గుడివాడ తాలూకాలలోని మెరకచేలకు కాలువ నీరు ఎక్కటంలేదని తెలుస్తున్నది.

తుంగభద్రలో ఈ ఏడు నీరు తక్కువగా ఉన్నదని అందువలన కె. సి. కెనాలుకు, కృష్ణ ఆనకట్ట క్రిందవున్న కాలువలకు తగినంతనీరు సప్లయిచేయలేక పోతున్నామని ఇంజనీర్లు అంటున్నారు కె. సి. కెనాలు రిపేర్లు అనుకున్న కాలానికి పూర్తి కానందున నీటి సప్లయి ఒక నెలరోజులపాటు వాయిదా వేయవలసి వచ్చిందని కూడా చెబుతున్నారు. కాని ఈ సమాధానాలు ప్రజలను సంతృప్తి పరచలేవు.

రాయలసీమకు గల కొద్దిపాటి జలాధారాలలో, కె. సి. కెనాలుముఖ్యమైనది. ఈ కాలువ లోతట్టు భాగాన్ని సిమెంటుచేసే కార్యక్రమం ఇంకా కొనసాగుతున్నది. అయితే ఈపని సకాలంలో కంట్రాక్టర్లు పూర్తి చేసేందుకు అవసరమైన జాగ్రత్తలు అధికార్లు వహించనందున నీటిరప్పయి నెలరోజుల వరకు వాయిదాపడి నేటి దుస్థితి ఏర్పడ్డది దీనితోపాటు చిన్నచిన్న డాములు, తూములు రిపేరు కానందువలన కూడా, నీటి కొరత తీవ్రమైంది.

ఈ విషయంలో అధికారుల అశ్రద్ధను విమర్శించవలసి ఉంటుంది. ఏమంటే కె. సి. కెనాలుక్రింద ప్రతిఏటా ఎంతో కొంత నీటికొరత ఏర్పడుతూనే ఉంది. ఆ విషయాన్ని రైతు కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు అధికారులకుఎప్పటికప్పుడు తెలియజేస్తూనే ఉన్నారు. అది గమనించిన అధికారులు, కాలువ రీమోడలింగ్ పని సకాలంలో పూర్తి అయ్యేటట్లు శ్రద్ధవహించ వలసింది. కాని వారట్టి శ్రద్ధను చూపలేదు. ప్రజల జీవనానికి అత్యవసరమైన నీటి సప్లయి విషయంలో అధికారులు ఇట్టి అలసత్వాన్ని ప్రదర్శించటం క్షంతవ్యం కాదు.

నీరు తగినంతగా సప్లయి కానందువలన, కాలువ మొగ గ్రామాలవారికి, కాలువక్రింద గ్రామాలవారికి నీటి కొరకై పోటీలుపడి, వివాదాలు ఏర్పడే అవకాశం కూడా ఉంది.

అధికారులు ఇప్పుడైనా మేల్కొని, నీటికొరత కలుగల కారణాలను వివరిస్తూ స్పష్టమైన ప్రకటన చేయాలి. సాధ్యమైనంత ఎక్కువ నీటిని కె. సి. కెనాలోలోకి వదలి, ఆ నీరు అందరికీ లభ్యమయ్యేటట్లు జాగ్రత్తలు వహించాలి.

విజయవాడ ఆనకట్టవద్ద కృష్ణలో సమృద్ధిగా నీరుంది. ఐనప్పటికీ బెజవాడ, గుడివాడ తాలూకాలలో నీటి యెద్దడి ఏర్పడిందంటే ఆశ్చర్యంగా వుంటుంది. వర్షాలు మూడు వారాలనుండి మాత్రమే లేవు. కృష్ణనీటిని సక్రమంగా సరఫరా చేస్తే నీటికొరత రాకుండా అధికారులు చేయగలిగే వారు. ఎందువలన పొలాలకు నీరు అందడం లేదో కనుగొని, ఆటంకాలను తొలగించేందుకు వెంటనే చర్యలు తీసికోవాలి

దుబ్బచేసి, పొట్టవేసే రోజుల్లో వరిచేలకు నీరు సమృద్ధిగా వుండాలి. అలాంటి సమయంలోనే నీటికొరత వలన పంటలు దెబ్బతినే ప్రమాదం వుంది. కాన ప్రభుత్వం లోటుపాటులను తక్షణమే సరిదిద్దవలసివుంది.

# బినామీల సృష్టి: భూముల విక్రయం

## రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన హెచ్చరిక ఫలితం

తిరువూరు, అక్టోబరు 8

భూసంస్కరణలు తెస్తానని ప్రభుత్వం ఇచ్చిన హెచ్చరిక తిరువూరు ప్రాంతంలోని భూస్వాములకు బాగా వుపయోగపడుతూంది. పలురకాల బినామీలు సృష్టించటం, భూముల అమ్మటం జోరుగా సాగుతూంది. ప్రజలలో భయము రేకెత్తించి అమ్మకాలు జరుపుతున్నారు. రిజిస్ట్రేషన్లు వగైరాలకు పాతపట్టాంపుర్లనై గాలిస్తున్నారు.

తెల్లదేవరపల్లి మాజీమెంబరు సాదారు సెప్టెంబరు 30వ తేదీకి 77 ఎకరాలు 42 వేలకు తూనపరాజు పర్వభూములు విక్రయించారు. 1956 నుండి ఇంతవరకు రెండున్నరలక్షల కిమ్మతు భూమిని అమ్మటం జరిగింది.

చట్టెలో మరొకభూస్వామి కొల్లి బుచ్చయ్యగారు ఇప్పటికే ఎంతో భూమిని అమ్మినారు. ముఖ్యంగా పెపిల్ మెంటు కోర్టులో పెండింగులోవున్న 800 ఎకరాల భూమిని అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారు. దబ్బు చెల్లించకపోయినా ప్రామిసరీనోట్లు వ్రాయించుకుంటున్నారు.

అలాగే ఇంకొక భూస్వామి అడుసుమల్లి విశ్వేశ్వరరావుగారు రెడ్డిగూడెం కమతం భూముల విక్రయించటం, బినామీలు సృష్టించటం జరుగుతూంది. ఫుట్టేల, చాట్రాయి, పెనుగొలను వగైరా ప్రాంతాలలో ఈ కార్యక్రమం సాగుతోంది.

## ఫ్రెంచిమంత్రివర్గ నిర్మాణప్రయత్నాలు

పారిస్, అక్టోబరు 7

ఇదివరలో రెండుసార్లు ప్రధాన మంత్రిపదవి నిర్వహించిన రెనీప్లెవెన్, కొత్త ఫ్రెంచిప్రభుత్వ నిర్మాణానికి ప్రయత్నించాలని చెప్పాడు. ఈయన నిజమైన రాడికల్‌పార్టీ వాయకుడు.

అధ్యక్షుడు రెనీకోటీ ఆయనను బ్రిటనీనుంచి పిలిపించి, మంత్రివర్గ నిర్మాణ బాధ్యతను అప్పగించారు. ఆయన అందుకు అంగీకరించాడు.

## సోషలిస్టు విధాన ఆధిక్యత

### ప్రముఖ సోవియట్ శాస్త్రజ్ఞుని వివరణ

లండన్, అక్టోబరు 7

సోవియట్‌రష్యా అణుశక్తి విషయంలో సైతేనేమి, కృత్రిమ ఉపగ్రహాల విషయంలో సైతేనేమి సాధించిన ఘన విజయాలకు ప్రధాన కారణము సోషలిస్టు వ్యవస్థేనని ప్రఖ్యాతి సోవియట్ భౌతిక శాస్త్రవేత్త పీటర్ కపిత్సా నిన్న మాస్కో రేడియోలో ప్రసంగిస్తూ చెప్పాడు.

అణుశక్తిని మొట్టమొదట శాంతియత ప్రయోజనాలకు వాడింది సోవియట్ యూనియన్. మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహాన్ని అంతరాళంలోకి పంపినది కూడా సోవియట్ యూనియనే అని ఆయన చెప్పాడు.

"మేం అమెరికావారి అంతసంపన్నులమూ కాము అన్న విషయాలో దాపరికం ఏమీలేదు. అయితే ఇంతే క్లిష్టమైన సాంకేతిక సమస్యలను వారిన్న ముందు ఎలా పరిష్కరించగలిగాము?

"క్షుధావంతులైన విజ్ఞాన శాస్త్రవేత్తలూ ఇంజనీర్లూ చాలామంది కలసికట్టుగా పనిచేయడంవల్లనే ఈ సమస్యలు పరిష్కారం కాగలవు. ఇతర విధానాలుగల దేశాలలో కన్నా మా దేశంలో సోషలిస్టు వ్యవస్థలో ఇలాంటి జట్టును ప్రోత్సహించడం, నిర్మించడం, ఉత్తేజం కలిగించడం, పనిచేయించడం చాల తేలిక అని నేనే తానుభవమే చాటి చెపుతున్నాడి" అని ఆయన అన్నాడు.

డాక్టర్ కపిత్సా కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో శిక్షణ పొందాడు. సోవియట్‌లో హైడ్రోజన్‌బాంబును నిర్మించినది ఈయనే అని చెపుతారు.

ఈయన ఒక రవ్వన్ సేనానికుమారుడు. ప్రథమ ప్రపంచ సంగ్రామానంతరం బ్రిటనుకు పలసవెళ్ళాడు. అక్కడ ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త లార్డ్ బాథర్‌ఫర్డ్‌కు సహాయకుడుగా పదేళ్ళపాటు అణువిచ్ఛేదన పరిశోధనలో కృషిచేశాడు.

1934 లో విజ్ఞానశాస్త్రపరిషత్తులో పాల్గొనడంకోసం మాస్కోవచ్చాడు. అప్పటినుంచీ అక్కడే స్థిరనివాసం ఏర్పరచుకొన్నాడు. 200 సంవత్సరాలు ఉనికిలోగా బ్రిటిష్ రాయల్ సొసైటీలో సభ్యత్వం పొందిన ప్రథమ విదేశ శాస్త్రవేత్త ఈయనే.

## పాక్ అధ్యక్షుని బీరాలు

### సింధునదీ జలాలు, కాశ్మీర్ సమస్యల ప్రస్తావన

కరాచీ, అక్టోబరు 7

భారతదేశం సింధునదీ కాల్వల నుంచి జలాలను నిరోధిస్తే, అది దురాక్రమణచర్య అవుతుంది. దురాక్రమణకు దురాక్రమణతోనే జవాబు చెబుతాం అని పాక్ అధ్యక్షుడు ఇస్కందర్ మీర్జా నేడిక్కడ కరాచీ ప్రజల సన్మానానికి జవాబు చెబుతూ అన్నాడు.

కాశ్మీర్ ప్రజలకు "స్వయంనిర్ణయ హక్కు" సంపాదించి పెట్టడానికి కృతనిశ్చయులమైవున్నామని చెబుతూ ఇలా అన్నాడు:

"లోగడ మనం తప్పులు చేశాం. సమస్య పరిష్కారమయ్యే అవకాశం లభించినప్పుడు అవకాశం వదలుకున్నాం. కాని చిందిపోయిన పాలను గురించి విచారించి లాభంలేదు."

బాగ్దాద్ కూటమిని, ఆగ్నేయాసియా కూటమిని మీర్జా సమర్థిస్తూ అవి రక్షణసంధులేనని, ఎవ్వరికీ వ్యతిరేకంగా ఉద్దేశించబడినవి కావని అన్నాడు.

ప్రస్తుత రాజ్యాంగక్రింద ఎన్నికలు జరిపి తీరుతామని, ఇందుకు తిరుగులేదని మీర్జా అన్నాడు. ఎన్నికలైన తర్వాత, ఏక రాష్ట్ర విధ్వంసక సమస్యను ఆలోచించగలమన్నాడు.

తూర్పు రామనాథపురంలో జరిగిన కొట్లాటల సందర్భంలో 457 గురిని అరెస్టుచేశారని కేంద్ర మంత్రి శ్రీ దాతార్ తెలిపారు

## ఎవ్వరూ భయపడ నవసరంలేదు

### సోవియట్ శాస్త్రవేత్త ప్రకటన

న్యూయార్క్, అక్టోబరు 6

అంతర్జాతీయ భూభౌతిక సంవత్సరంలో ప్రయోగిస్తానని సోవియట్ ఇదివరలో ప్రకటించిన ఉపగ్రహం, ఇప్పుడు పంపినది కాదని, ప్రొఫెసర్ ఫ్లగోన్ రహన్ నేడిక్కడ తెలియజేశారు. ఉపగ్రహ పరిశోధనలో ఈయనకు ముఖ్యమైన పాత్ర వుంది.

టెలివిజన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం వదలిపెట్టబడిన ఉపగ్రహం సాంకేతిక సందేశాలను పంపడంలేదని, తెలిపారు.

కేవలం ప్రయోగాత్మకచర్యకాబట్టి, అది పనిచేస్తుందని రూఢినమ్మకం లేదు కాబట్టి ముందుగా ఉపగ్రహ ప్రయోగం గురించి ప్రకటించలేదని ఆయన చెప్పాడు.

అమెరికాకూడా ఉపగ్రహాన్ని పంపితే, సోవియట్ చాలమంచిదేనని అన్నాడు. మానవులను విశ్వాంతరాళంలోకి తీసుకుపోవడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమం గురించి ఎవ్వరూ భీతిచెందవలసిన అవసరం లేదన్నాడు. విజ్ఞాన శాస్త్రానికి దోహదం చేయడమే సోవియట్ ఉద్దేశంకాని, భూమిపై ఆధిపత్యం సంపాదించడంకాదన్నాడు. ప్రచారం కోసమే సోవియట్ ఉపగ్రహాన్ని వదలిందన్న ఆరోపణను ఆయన ఖండించాడు.

## అణ్వస్త్రాల పోటీ

### ప్రజల శ్రేయస్సుకు విరుద్ధం అని కుజ్నెట్సోవ్ ప్రకటన

న్యూయార్క్, అక్టోబరు 7

అణు - హైడ్రోజన్ అయుధాల పోటీ, ప్రజల ప్రాథమిక ప్రయోజనాలకు విరుద్ధమైనదని, సోవియట్ ఉపవిదేశాంగమంత్రి వాసిలీ కుజ్నెట్సోవ్ నేడిక్కడ విరాసలీగల్ కమిటీలో ప్రసంగిస్తూ చెప్పారు. ఈ పోటీ యుద్ధ ప్రమాదాన్ని హెచ్చు చేస్తుందని, వివిధ దేశాల మధ్య అవిశ్వాస వాతావరణాన్ని పెంపొందిస్తుందని, ఆయన అన్నారు.

"చాల దేశాలలో యుద్ధప్రచారాన్ని జోరుగా సాగిస్తున్నారు. ద్వితీయ ప్రపంచ యుద్ధాత్పూర్వ కాలంలోవలె, ఇప్పుడుకూడా ప్రజల మధ్య విద్వేషాన్ని రెచ్చగొట్టే ప్రచారం వినవలసుతున్నది.

"కొన్నిదేశాల పాలకవర్గాలు ఇతర దేశాలపై విద్రోహకార్యలు సాగిస్తున్నవి. ఆ దేశాలలో ప్రజాతంత్ర వ్యవస్థను విచ్ఛిన్నంచేసి, జాతి పెట్టబడిదారీ వ్యవస్థను రద్దాలని ప్రయత్నిస్తున్నవి."

"దురాక్రమణనిర్వచనం" గురించి తీర్మానం ప్రతిపాదిస్తూ, కుజ్నెట్సోవ్ ప్రసంగించారు. ఏ దేశంలోగాని విప్లవం, విప్లవ ప్రతీఘాతం, అంతర్యుద్ధం, సమ్మెలు జరిగినా, ఏదైనా రాజకీయ సాంఘిక వ్యవస్థలను స్థాపించినా, దానిని సాకుచేసుకొని దురాక్రమణ చేయరాదని ఈ తీర్మానం హెచ్చరిస్తోంది.

## అంధులకు సహాయకార్యక్రమం

### హైద్రాబాద్ సమావేశంలో విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టోబరు 2

ఆంధ్రప్రదేశ్‌లో నేత్రహీనులైన ప్రతివారికి విద్యాబోధన లలితకళలయందు, చేతిపనులయందు శిక్షణ సౌకర్యాలు కలుగజేసి, వారికి జీవనోపాధి కలిగించేవిషయ ఎంతో చేయవలసివున్నదని ఆంధ్ర కళ్యాణ సంస్థాధ్యక్షులగు శ్రీ బి. వెంకటరెడ్డిగారు నేటి సాయంకాలం మలకపేట ప్రభుత్వ ఆంధ పాఠశాలలో జరిగిన సమావేశంలో నొక్కి వక్కాణించారు.

ఈ సంఘముయొక్క అభివృద్ధిని గూర్చి ఇలా అన్నారు: ఈ సంఘం స్థాపింపబడి 5 సంవత్సరాలైనది. ఈ వ్యవధిలో చెప్పుకోతగినంత అభివృద్ధిని చేయకపోయినా యేదో కొంత అభివృద్ధిని సాధించినదనుటలో సంశయం లేదు. మొట్టమొదట చెత్తంపనిలో శిక్షణపొందినవారికి ఆర్థిక సంపాదన కలుగచేయడానికి వారికి శిక్షణ యివ్వడానికి ఒక వర్క్‌షాపు తెరవబడింది. ఇదే అభిప్రాయంతో సంగీత పాఠశాల కూడ ఒకటి ఆరంభించబడినది. దురదృష్టవశాత్తు కొన్ని కారణాల అనుకూలించనందున వర్క్‌షాపు ప్రస్తుతం మూసివేయబడి, సంగీత పాఠశాలమాత్రము అభివృద్ధి చెందుతున్నది.

సంఘసభ్యుల సంఖ్య హెచ్చించాలనే, ఒక హైద్రాబాదు విద్యార్థులనే గాక కడప, రెడ్డిపాలెం, గుంటూరు, విజయవాడ ఆంధ పాఠశాల విద్యార్థులను కూడ సంఘంలో చేర్చుకొనుటకు మనముందు ప్రయత్నించాలనీ, రాష్ట్రంలో, అంధులందరినీ కాక అంధుల శ్రేయోభిలాషులను వారు కూడ సంఘంలో చేరటానికి ప్రోత్సహించాలనీ కోరారు.

## బాపట్ల మాజీ చైర్మన్ ఆకస్మిక మరణం

### శ్రీ వెలగపూడి సుబ్బారావుగారు

బాపట్ల, అక్టోబరు 4

నేటి ఉదయం బాపట్ల పురపాలక మాజీ సంఘాధ్యక్షులు శ్రీ వెలగపూడి సుబ్బారావు పంతులు బి. ఏ. బి. ఎల్. గారు ఆకస్మికంగా మరణించారు. వీరి మరణవార్త వినగానే పట్టణంలోని స్కూళ్లన్నీ వెంటనే సూచకంగా మూసివేశారు. 5వ తేదీన పురపాలక సంఘ సభ్యులు చైర్మన్ గారి అధ్యక్షతన సమావేశమై వారి ఆత్మశాంతికి ప్రార్థించారు.

ఆ సాయంత్రమే జరిగిన బహిరంగసభలో శ్రీ కొల్లా వెంకయ్య ప్రభృతులు వారి కుటుంబానికి తమ సంతాపం తెలిపారు. శ్రీ సుబ్బారావుగారు ఆంధ్రరాష్ట్రోద్యమ ప్రారంభం నుంచి ఆ వుద్యమంలో పాల్గొని అందుకు తీవ్రమైన కృషిచేశారు. ఒక బాలికోన్నత పాఠశాల నెలకొల్పి, అనేక వ్యయప్రయాసలకోర్చి, కష్టనష్టాలను భరించి, అభివృద్ధి చేశారు. మున్సిపల్ చైర్మన్‌గా పట్టణ పురోభివృద్ధికి తన శక్తివంచన లేకుండా పాటుబడి ప్రజాసన్నతల పొందారు.

## ఉప్పుగుండూరు వద్ద బౌద్ధ శిల్పాలు

ఉప్పుగుండూరు, అక్టోబరు 7

స్థానిక రైతులొకరు ఇక్కడికి రెండుమైళ్ళ దూరంలో ఫిరంగుల దిన్నెవద్ద తన స్వంతభూమికి మధ్య గల దిబ్బను త్రవ్విస్తూ వుండగా సుమారు 2 కొలతల లోతున సున్నంతో కట్టిన ఇటుకరాతి పునాదులు వాటిమధ్య రకరకాలైన బౌద్ధ నిర్మాణాలు, శిలా స్థంభాలు, బుద్ధ జీవిత చిత్రాలు బైటపడినవి. ఈ ఫిరంగుల దిన్నె (పరాసు బ్రిటిష్ వాళ్లకు - వారికి జరిగిన యుద్ధంలో అక్కడ ఫిరంగులు ఉంచారు కనుక ఆపేరు వచ్చింది) ఒకప్పుడు ఉచ్ఛస్థితిలో ఉన్న గ్రామమున - అక్కడ బౌద్ధ భిక్షువులు నివసించి ఉంటారని, సముద్రపు పోటునకు గురై - ఆ ఊరంతయు నాశనమై కాలగర్భమున కలసి ఉండవచ్చునని ఊహించబడుతున్నది.

## పశ్చిమపాక్ ఏకరాష్ట్రనిర్మాణం ఆచరణలో విఫలమైంది

### ప్రజావాంఛలను గౌరవించడం అవసరమని ఖాన్‌సాహెబ్ ప్రకటన

లాహోరు, అక్టోబరు 8

జనరల్ ఎన్నికలు జరిగేలోగా పాకిస్తాన్ రాజ్యాంగాన్ని పెద్దగా సవరించడం అవాంఛనీయ మవుతుందని, రిపబ్లికన్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ ఖాన్‌సాహెబ్ నేడిక్కడ చెప్పాడు.

పశ్చిమపాక్ ఏకరాష్ట్రీ సమస్యపై ఆయన రిపబ్లికన్ పార్టీ వైఖరిని వివరిస్తూ ఇలా అన్నాడు:

"ఏకరాష్ట్రీ సమస్యపై తగాదాను రాజ్యాంగ బద్ధంగా, ప్రజాభీష్టాలననుసరించి పరిష్కరించాలేగాని, నియంతృత్వ వ్యక్తిగత ఇష్టాయిష్టాల ప్రాతిపదికమీద కాదు.

"నేషనల్ అవామీపార్టీతో ఒప్పందం చేసుకోవడంద్వారా రిపబ్లికన్ పార్టీ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి, జనరల్ ఎన్నికలవాయిదా వేయించడానికి, రాష్ట్రీయ తత్వాలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నదని, సుహ్రావర్దీ అంటున్నారు. ఈ ఆరోపణలను నేను నిరాకరిస్తున్నాను. దేశంలో జనరల్ ఎన్నికలు సాధ్యమైనంత త్వరగా జరగడానికి అడ్డుపడే ఏ చర్యనుగాని, రిపబ్లికన్ పార్టీ ఆమోదించజాలదు.

"ఏకరాష్ట్రనిర్మాణం ఉద్దేశాలు మంచివేనని అంగీకరిస్తాను. అయితే మైనారిటీప్రాంతాలలో దీనిని వ్యతిరేకించేవారు చాలమంది వున్నారని మేము గుర్తిస్తాం. వారి అభిప్రాయాలను గౌరవించడం అవసరం. ఆ ప్రాంతాలవారి సందేహాలను నివృత్తిచేయడంలో ఈ పథకం విఫలమైంది. వారి అభిప్రాయం ఎలా వున్నప్పటికీ ప్రజా వాంఛల ననుసరించి, ప్రజా ప్రతినిధులు రాజ్యాంగ నిర్ణయాలుచేసే హక్కువున్నదని భావించడంచేత, రిపబ్లికన్ పార్టీ ఏకరాష్ట్రీ వ్యతిరేక తీర్మానాన్ని బలపర్చడానికి నిశ్చయించింది. ఏ పథకం ఎంత మంచిదైనప్పటికీ, ప్రజల సమ్మతి లేకుండా వారిపై రుద్దడానికి ప్రయత్నించడం నియంతృత్వదారితీయదు.

"సుహ్రావర్దీ తన మిశ్రమ మంత్రివర్గంలో విభేదాలను ముందు సర్దుబాటు చేసుకోవాలి. వారిపై దుష్ప్రచారం పోస్తూ, వారి మద్దతుకోసే ప్రభుత్వాన్ని నడపడానికి ప్రయత్నించడం, రాజకీయ నజాయితీని ప్రదర్శించే పద్ధతి కాదు.

### సుహ్రావర్దీ ప్రసంగం

నిన్నరాత్రి లాహోర్‌లో ఒక బహిరంగ సభలో సుహ్రావర్దీ ప్రసంగిస్తూ, పశ్చిమ పాకిస్తాన్ విభజన, పాకిస్తాన్ పునాదులను దెబ్బతీస్తుందన్నాడు. పశ్చిమ పాక్ విభజనను ఆమోదిస్తే, అంత ప్రాంతీయతిగా దాని పరిమ్మరించడానికి కేంద్రంవద్ద అధికారం వుండదన్నాడు. రిపబ్లికన్, ముస్లిం లీగు నాయకులు విభజన ప్రతిపాదనను బలపర్చడం ద్వారా ప్రజలలో ప్రతిష్ట పోగొట్టుకున్నారని చెప్పాడు.

కాశ్మీర్ సంగతేమిటి అని ఒకరు సభలోనుంచి కేకవేస్తగా సుహ్రావర్దీ ఇలా అన్నారు:

"మీ ఇంటికి నిప్పంటుకున్నవున్నపుడు, కాశ్మీర్ సంగతి ఏమూలో చిస్తావు? ముందు విచ్ఛిన్నతలను ఓడించు, తర్వాత కాశ్మీర్ వస్తుంది."

## లిటిల్ రాక్ ఉద్రంతం

### ఫెడరల్ సైనికులపై గవర్నర్ అసభ్యారోపణ

లిటిల్ రాక్, అక్టోబరు 7

తొమ్మిదిమంది నీగ్రో విద్యార్థులు ఎట్టి సంఘటనా లేకుండా నేడు సెంట్రల్ హైస్కూలులో ప్రవేశించారు. వారికంటె ఆర్కన్సాస్ పౌరులు వచ్చారు.

లిటిల్ రాక్‌లో ఫెడరల్ సైనికులు ఎంతకాలం వుండేది తెలియదని వాషింగ్టన్‌లో అధ్యక్షుని ప్రెస్ కార్యదర్శి జేమ్స్ హాగర్టీ చెప్పాడు.

లిటిల్ రాక్‌స్కూల్‌లో ఫెడరల్ సైనికులు విద్యార్థినుల వెంట వారు దుస్తులు వేసుకునే గదులలో ప్రవేశిస్తున్నారని, గవర్నర్ ఫౌబస్ ఆరోపించాడు. ఈ ఆరోపణ అబద్ధం, అసభ్యమూ అని వైట్‌హౌస్ ప్రతినిధి ఒకరు ఖండించాడు.

లిటిల్ రాక్‌లో ఫెడరల్ సైనికుల అధిపతి మేజర్ జనరల్ ఎడ్విన్ వాకర్‌కు గవర్నర్ ఫౌబస్ పై విధముగా ఉత్తరం రాస్తూ, ఉత్తరం చేరకముందే దానిలోని వివరాలను బయటపెట్టాడు. అంతేకాక, ఉత్తరంపై "ఆక్రమణసేనల అధిపతికి" అని రాశాడు. అంతట జనరల్ వాకర్ ఆ ఉత్తరాన్ని చించకుండానే తిరగకొట్టాడని జేమ్స్ హాగర్టీ చెప్పాడు.

## ఐక్ - కృష్ణమాచారి సమావేశానికి ఏర్పాటు

వాషింగ్టన్, అక్టోబరు 8

భారత ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి, భారత కాలమానం ప్రకారం నేటిరాత్రి 8 గంటలకు అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌ని కలుసుకుంటారు. ఈ సంభాషణలలో భారత రాయబారి శ్రీ జి. ఎల్. మెహతా, అమెరికా విదేశాంగ శాఖలో ఆగ్నేయాసియా వ్యవహారాలమంత్రి విలియమ్ రాబర్ట్సన్ పాల్గొంటారు

## పందలపాక మిల్లు తగాదా

### పారిశ్రామిక ట్రిబ్యునల్ తీర్పు

హైద్రాబాద్, అక్టోబరు 7

తూర్పు గోదావరిజిల్లా పందలపాక జువిలిమిల్లు కార్మికులకు, యజమానులకు ఏర్పడిన మూడు వివాదాలపై పారిశ్రామిక ట్రిబ్యునల్ (హైద్రాబాద్) ఇచ్చిన తీర్పు ఆంధ్ర గెజెట్‌లో ప్రకటించబడింది.

తీర్పులో ఇలావుంది: డి. వెంకటపతి, వి. వేరయ్య అను కార్మికులను డిస్మిస్ చేయడం అక్రమం. వారిని వెంటనే పనిలోకి తీసుకోవాలి. తీసివేసినప్పటినుండి సర్వీసు కూడా లెక్కకెడుతూ అప్పటినుండి జీతాలుకూడా ఇవ్వాలి. రెండవ షిఫ్టు రద్దుచేయడం కార్మికులు కుదుర్చుకొన్న ఒప్పందం ప్రకారం న్యాయమైనదే. ఆ షిఫ్టు కార్మికులను ఆ మేరకు తొలగించటం కూడా న్యాయమే.

ఫ్యాక్టరీ యాక్టులాంటి పారిశ్రామిక న్యాయసూత్రాల కవసరమైన అన్ని సందర్భాలలోనూ 1951 మే నుండు సర్వీసుకూడా లెక్కలోకి తీసుకోవలసిందే. (యజమానులు చేతులు మారినందున 1951 లో ఫ్యాక్టరీని మూసి 52 లో తెరిచారు. అందువల్ల సర్వీసు లెక్కలోకి తీసికోనవసరం లేదని యజమానుల వాదన.)

కార్మికుల తరపున శ్రీ బి. యల్. ఎమ్ శాస్త్రి, యజమానుల తరపున శ్రీ వి. పురుషోత్తంగార్లు ట్రిబ్యునల్ ముందు వాదించారు.

## సిరియా తటస్థ విధానం

### ఐరాస అసెంబ్లీలో సిరియా విదేశాంగ మంత్రి వివరణ

న్యూయార్క్, అక్టోబరు 7

ప్రాచ్యప్రపంచ పోరాటంలో తమ దేశం క్రియాశీలమైన తాటస్థ్యాన్ని వహిస్తుందని, తమవల్ల ఏకశాంతికి ప్రమాదంలేదని సిరియా విదేశాంగ మంత్రి సాలాఎల్‌బితార్ నేడు ఐరాస జనరల్ అసెంబ్లీలో ఉపన్యసిస్తూ చెప్పారు.

"ఇండుకువిరుద్ధంగావాదించే వాస్తవాపట్ల వారి శత్రుత్వం న్యాయమేనని నిరూపించడానికి ప్రయత్నిస్తున్నారన్నమాట.

"మమ్మల్ని ప్రశాంతంగా వుండనివ్వండి, దేశ, విదేశరంగాలలో మా స్వీయ విధానాలను అనుసరించనివ్వండి అని మాత్రమే మేము చెబుతున్నాం.

"ఏ నిబిరంతోగాని, రాజ్యకూటమితోగాని కలవకుండా వుండటమే, సిరియా విధానం. మా తాటస్థ్యం క్రియాశీలమైనది. తత్ఫలితంగా మేము ప్రపంచసంఘటనలను క్రద్ధగా, నిష్పక్షపాతంగా పరిశీలించ గలుగుతాము. ప్రపంచాన్ని ప్రాబల్య రంగాలుగా విభజించడంలో మాకు నమ్మకం లేదు" అని సాలాబితార్ పేర్కొన్నారు.

## రామనాథపురం కొట్లాటలు

### రాజకీయాలేమీ లేవని శ్రీ దాతార్ అభిప్రాయం

మధుర, అక్టోబరు 7

దేశ్యవ్యవహారాల సహాయ మంత్రి శ్రీ బి. యస్. దాతార్ తూర్పు రామనాథపురం జిల్లాలో మూడు రోజులపాటు పర్యటించి నేడిక్కడ పత్రికాగోష్ఠి జరిపారు.

గత జనరల్ ఎన్నికలలోనూ, ఆ తరువాత జరిగిన ఉపఎన్నిక సందర్భంలోనూ తేవార్లకూ, హరిజనులకు మధ్య ఏర్పడిన విద్వేషాలు పెరిగిన ఫలితంగానే గత నెలలో అక్కడ కొట్లాటలు జరిగాయనీ, ఆవిధంగా అవి రాజకీయమైన తగాదాలంటే తనకభ్యంతరం లేదని శ్రీ దాతార్ అన్నారు. అంతకుమించి ఆ కొట్లాటల్లో వేరేరాజకీయాలేమీ లేవని ఆయన తన అభిప్రాయాన్ని వెలిబుచ్చారు

తూర్పు రామనాథపురంలో పరిస్థితిని గురించి కేవు మద్రాసు ప్రభుత్వంతో తాను చర్చించగలనని శ్రీ దాతార్ తెలియజేశారు. అక్కడి పరిస్థితులపై తన అభిప్రాయాలను గురించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక నందజేయగలనన్నారు.

ఇప్పుడు ప్రివెంటివ్ డిటెన్షన్‌లో ఉన్న పార్లమెంటు సభ్యుడు శ్రీ ముత్తు రామలింగతేవార్ విడుదల సమస్యను గురించి విలేకరులు ప్రశ్నించగా ఆ సమస్య పూర్తిగా మద్రాసు ప్రభుత్వానికి సంబంధించినదని శ్రీ దాతార్ అన్నారు

## అత్యంతవివేకంతో పరిపాలన చేస్తున్న కేరళ కమ్యూనిస్టులు

### కేంద్రకార్మికమంత్రి శ్రీ నందా అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 7

కేరళలో కమ్యూనిస్టులు అత్యంత వివేకంతో పరిపాలన సాగిస్తున్నారన్న అభిప్రాయాన్ని కేంద్ర కార్మికమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ఆగ్రాలో ప్రకటించి వచ్చిన తర్వాత తన సన్నిహితులకు వెలిబుచ్చారని తెలుస్తోంది.

తన పర్యటన సందర్భంలో కమ్యూనిస్టు ప్రభుత్వం తీసుకున్న పట్టానికి ఏమాత్రం పొంతలేని విధంగా ప్రవర్తించినదని ఆయన చెప్పుకున్నట్టుగా వినవస్తున్నది. టీ, కాఫీ, రబ్బరు తోటల ప్రాంతంలో తన పర్యటిస్తున్నప్పుడు, రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. వి. థామస్ తన వెంట రాలేదనీ, రాష్ట్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయుతలచుకొన్నవారు యథేచ్ఛగా కేంద్ర మంత్రికి నివేదించుకోటానికి వీలుగా శ్రీ థామస్ అలా చేశారనీ శ్రీ నందా వివరిస్తున్నారట.

తోటలలో ఉత్పత్తికిగానీ, ఇతర పరిశ్రమలలో ఉత్పత్తికిగానీ ఎలాంటి విఘాతం ఏర్పడకుండా తగు జాగ్రత్తలు తీసుకొంటామని రాష్ట్ర మంత్రులు కేంద్రమంత్రి శ్రీ నందాకు హామీ యిచ్చారు. జాతీయ విధానాలకు సంబంధించి సంతవరకు కేంద్ర ప్రభుత్వం

## రామచంద్రపురం సహకార తనఖా బ్యాంకు పరిస్థితులు

రామచంద్రపురం, అక్టోబరు 1

తూర్పు గోదావరిజిల్లా రామచంద్రపురం సహకార భూమి తనఖా బ్యాంకు సొమ్ము అపహరించబడినట్లు ఇక్కడ వదంతిగా ఉన్నది. మేనేజరులు తాలూకు డివిడెండ్లు ఒక్క రోజులోనే 100 మందికిపైగా యిచ్చినట్లు ఎక్కౌంట్లలో వ్రాశారు. ఉద్యోగులు తనిఖీచేయగా విచారణలో కొంతమంది మేనేజరుల సంతకాలు నకిలీ ముద్రలు ఫోర్జరీచేయబడినట్లు బయటపడిందని అంటున్నారు. భూమి తనఖా బ్యాంకు కార్యదర్శిగా శ్రీ వింజమూరి నరసింహమూర్తిగారు పనిచేస్తున్నారు. వీరిని ఇటీవలనే సెంట్రల్ బ్యాంకు కార్యదర్శిగా నియమించారు. భూమి తనఖా బ్యాంకు ఛార్జీని అప్పచెప్పేముందు డివిడెండ్లు ఒక్కసారిగానే యిచ్చినట్లు వ్రాసింది వీరేనని అనుకుంటున్నారు. (వి. వి.)

హరిజన సంక్షేమ కేంద్ర సలహా సంఘం అక్టోబరు 12 వ తేదీన ఢిల్లీలో సమావేశమవుతుంది.

## బజారు ధరలు

విజయవాడ, అక్టోబరు 8

(మధ్యాహ్నం గం. 1 వరకు)

### బంగారం ధరలు

| | | |
|---|---|---|
| మేలిమిపోగు | 108 | 0 0 |
| నూనె | 106 | 0 0 |
| నవరత్నం | 72 | 0 0 |
| కెంపు 100 తులములు | 184 | 0 0 |
| 1 తులము | 1 | 14 0 |

### ధాన్యం ధరలు

| | | |
|---|---|---|
| 24 నెంబరు | 27 | 0 0 |
| వంకసన్నాలు | 24 | 0 0 |
| 12 నెంబరు | 23 | 0 0 |
| అక్కుర్లు | 23 | 8 0 |
| తమలపు | 22 | 12 0 |
| కోణామణి | 22 | 12 0 |

### బియ్యం ధరలు

| | | |
|---|---|---|
| 24 నెంబరు | 65 | 0 0 |
| వంకసన్నాలు | 61 | 0 0 |
| 12 నెంబరు | 59 | 0 0 |
| అక్కుర్లు | 57 | 8 0 |
| తమలపు | 57 | 8 0 |
| కోణామణి | 57 | 8 0 |

### అవరాల ధరలు

| | | |
|---|---|---|
| మినుములు 240 పౌ॥ | 48 | 8 0 |
| కందులు (మాగాణి) | 36 | 0 0 |
| పల్లపెసలు (మాగాణి) | 43 | 0 0 |
| పచ్చపెసలు 280 | 42 | 0 0 |
| ,, (మెట్టది) | 36 | 0 0 |
| శెనగలు (దేశవాళి) | 39 | 0 0 |
| శెనగలు (పంజాబు) | 34 | 8 0 |
| ధనియాలు 90 పౌనులు | 17 | 0 0 |
| ఉలవలు | 35 | 0 0 |
| ఆముదాలు | 50 | 0 0 |
| పంచదార (ఉయ్యూరు) | 103 | 2 3 |
| కొబ్బరినూనె డబ్బా | 34 | 4 0 |
| నెల్లూరి మణుగు | 6-0-0 | 7 8 0 |
| బెల్లం ,, | 4-0-0 | 5 4 0 |
| ,, పాత ,, | 3-0-0 | 4 0 0 |
| మిర్చి ,, | 12-0-0 | 18 0 0 |
| నీరుల్లి ,, | 3-6-0 | 4 2 0 |
| చింతపండు ,, | 3-4-0 | 4 12 0 |
| నువ్వులమూట (మణుగున్నర) | | 88 8 0 |
| తేయాకునరపట్టు 177 పౌ॥ | 59/- | 60/- |
| ,, నూనె మణుగు | | 16 12 0 |
| ,, కేజీ 160 పౌ॥ | | 16 0 0 |
| ,, పుడ్డిపిండి 160 పౌ॥ | | 19 8 0 |
| కొబ్బరికాయలు 1000 పాత | | 174 0 0 |
| కొత్త | | 165 0 0 |
| పసుపు పుట్టి | 65/- | 85 0 0 |
| కాకినాడ | | 115 0 0 |
| నంచులు 100 | | 108 4 0 |
| డిటో పొర్వస్టు అక్టోబరు | | 100 0 0 |

# అఖిలాంధ్ర గీత పని వారల సదస్సు

## జిల్లాసంఘాలకు సదస్సు సమావేశకర్తల విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టోబరు 6

అఖిలాంధ్ర గీతపనివారల సదస్సు ఖమ్మం జిల్లాలోని గార్ల పట్టణంలో అక్టోబరు 19, 20 తేదీలలో జరుగుతుందని తెల్పుతూ ఆ సదస్సు సమావేశకర్తలు శ్రీ ఎస్. ఆర్. దాట్ల, శ్రీ బి. ధర్మభిక్షంగార్లు జారీ చేసిన ప్రకటనలో వివిధ జిల్లాల గీత పనివారల సంఘాలు తమ క్రింద పేర్కొన్న విధంగా ప్రతినిధులను ఎన్నుకొని పంపాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ పర్యవసానంగా ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలోని అన్ని రాజకీయపార్టీలు, వివిధ ప్రజా సంస్థలు పరస్పరం లీనమయాయి. ఉభయ ప్రాంతాలలోని అన్ని వృత్తిదారుల సంఘాలను ఐక్యపరచి ఒకే ఐక్యసంఘమును నిర్మించాలని ఇంతవరకు కృషి చేయుచూ వచ్చాము. కొంతమంది నాయకుల ఒత్తిళ్ళు పోకడవల్ల, పదవీ వ్యామోహంవల్ల అన్ని వర్గసంఘాల నిర్మాణం సాధ్యంకాలేదు.

కావున ఉభయ ప్రాంతాలలోను ఒకే ఆశయం గల సంఘాలు పరస్పరం లీనమై ఆలోచనను తీర్చవలసి వుంది. తెలంగాణాలో కేంద్రీకృత రాష్ట్ర గీతకార్మికసంఘం ఏర్పడియుండలేదు. ఆయా జిల్లాలలో జిల్లాసంఘాలు మాత్రం ఏర్పడి చాలాకాలంగా పని చేయుచున్నవి. 1956 డిసెంబరులో తెలంగాణాలోని అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు హైద్రాబాదులో సమావేశమై ఆంధ్రప్రాంతంలోని ఆంధ్ర రాష్ట్ర కల్లుగీత కార్మికసంఘం తెలంగాణాలోని వివిధ జిల్లా కార్మిక సంఘాలు పరస్పరం లీనం కావాలని దీనికి ప్రాతిపదికగా ఆంధ్రప్రదేశ్ అంతటినుండి ప్రతినిధులనుఆహ్వానించి, ఖమ్మంమెట్టులో సదస్సు జరుపాలని తీర్మానించారు.

పై ఆదేశానుసారం 19, 20 అక్టోబరు 1957 తేదీన ఖమ్మం, గార్లలో కల్లుగీత కార్మిక సదస్సు జరుపుటకు నిర్ణయించబడింది. ఈ సదస్సుకు ఆంధ్రరాష్ట్ర కల్లుగీత కార్మికసంఘ రాష్ట్రకమిటీ కార్యనిర్వాహక వర్గ సభ్యులు, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు ఎన్నుకోబడకుండానే ప్రతినిధులవుతారు. మిగతావారి విషయంలో ఆయా జిల్లా సంఘాలు యీ దిగువ విధంగా తమ తమ ప్రతినిధులను ఎన్నుకొని పంపించాలి.

(1) శ్రీకాకుళం 3, (2) విశాఖపట్టణం 4, (3) తూర్పుగోదావరి 10, (4) పశ్చిమగోదావరి 25, (5) కృష్ణా 20, (6) గుంటూరు 15, (7) నెల్లూరు 10, (8) కర్నూలు 4, (9) చిత్తూరు 3, (10) అనంతపురం 8, (11) కడప 3, (12) ఖమ్మం 25, (13) వరంగల్లు 20, (14) నల్లగొండ 25, (15) మహబూబ్‌నగరు 5, (16) నిజామాబాదు 10, (17) మెదక్ 5, (18) అదిలాబాదు 3, (20) కరీంనగరు.

ఎజెండా: (1) ఉద్యోగుల సమీక్ష, (2) వివిధ సంఘాల విలీనీకరణ, (3) ముందు కార్యక్రమం (4) నూతన సంఘ కార్యనిర్వాహకవర్గ ఎన్నికలు.

గీత కార్మికుల పరిస్థితి నానాటికి దుర్భర మవుతున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని ఉద్యమాన్నంతా సమన్వయించి తగు విధంగా నడుపుటకుగాను కేంద్ర సంఘాన్ని నిర్మించుట ఇప్పటికేఅవశ్యమైంది. దీని ప్రాముఖ్యతను గుర్తించి గీతకార్మికులు, కార్యకర్తలు, నాయకులు, ప్రతినిధులుగా తప్పక హాజరై, కన్వెన్షన్‌ను విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

ఇప్పుడున్న పరిస్థితుల్లో అందరికీ అర్థమైనదిగా ఆహ్వానాలు పంపుట సాధ్యంకాదు. అందువేత ఆహ్వానాలు అందనివారు యీ పత్రికా ప్రకటనే ఆహ్వానంగా భావించగోరుతున్నాము.

గమనిక: ప్రతినిధి రుసుం 1-0-0 చెల్లించాలి. గార్లఖమ్మంహైద్రాబాదు రైలు మార్గంలో డోర్నకల్ ప్రక్కస్టేషన్.

## ఉరవకొండలో సాహిత్య గోష్ఠి

ఉరవకొండ, అక్టోబరు 4

శ్రీ కరి బసవస్వామి రిక్రియేషన్ క్లబ్ వారి ఆధ్వర్యాన ఉరవకొండ హైస్కూలు భవనంలో నవరాత్రుల సందర్భంలో సాహిత్యగోష్ఠి జరిగింది. భువనవిజయం, విశ్వగుప్త సామ్రాజ్యం, శ్యామలేశ విశేషాలు, ఆంధ్ర సంస్కృతి, పెద్దబాయ్యడు, మహమ్మదు ఇక్బాల్ కవి, రామచరిత్రమానస్ (తులసీదాస రామాయణం) మొదలగు విషయములపై పండితులు ఉపన్యాసాలు ఇచ్చారు.

మహోర్నవమి రోజున క్లబ్బు సభ్యులు "త్యాగయ్య" అను నాటికను, విజయదశమిరాత్రి స్థానిక నవోదయ నాటకమండలివారు "ధర్మదీక్ష" అను నాటకాన్ని ప్రదర్శించారు.

## సన్నయ, కాళిదాస జయంత్యుత్సవాలు

బాపట్ల, అక్టోబరు 8

ఈనెల 2, 3 తారీఖులలో సన్నయ, కాళిదాస జయంత్యుత్సవాలు ఇక్కడ జరిగాయి. సన్నయ జయంతిసందర్భంలో శ్రీ సేవూరి విశ్వనాథశర్మగారు అధ్యక్షతవహించారు. సన్నయను ప్రశంసిస్తూ జక్కులమడక శ్రీ రామమూర్తిగారు, ప్రతాప వెంకటేశ్వర శతావధానిగారు పద్యములు చదివారు. శ్రీ అబ్బరాజు రాఘవయ్యగారు సన్నయ పదజాలాన్ని గూర్చి, శ్రీ సింగంపల్లి సీతారామయ్యగారు సన్నయగారి ప్రసన్నకథాసంవిధాన యుక్తినిగూర్చి వివరించారు.

విజయదశమినాడు జరిగిన కాళిదాస జయంతికి జక్కులమడక శ్రీరామమూర్తిగారు అధ్యక్షత వహించారు. కుమారి అనసూయాదేవిగారు వీణావాద్యం వినిపించారు. శ్రీమాన్ శ్రీమద్దులూరి రామకృష్ణ బి. ఏ. గారు, కె. తిరువెంకట రామానులాచార్యులుగారు, శ్రీ కస్తూరి రాఘవ రామచంద్రశర్మగారు కాళిదాసు ప్రతిభనుగూర్చి ఉపన్యసించారు. విద్యార్థులు 'అంతాయింతే' అను నాటికను ప్రదర్శించారు.

## పరకాల బుద్ధ గ్రంథాలయం

పర్కాల, అక్టోబరు 7

పరకాల బుద్ధ గ్రంథాలయానికి పాలీవారు. 600 లు పంజూరు చేయాలని తహశీల్దారు శ్రీ ఎ. బి. నర్సారెడ్డిగారు ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. పురప్రముఖులు గ్రంథాలయానికి ఆరుకుర్చీలు, ఒక అల్‌మైరా విరాళంగా ఇచ్చారు.

గ్రంథాలయ కమిటీ ఎన్నికలు ఈ నెల 2 వ తేదీన జరిగాయి. శ్రీ కె. నరసింహారెడ్డిగారు అధ్యక్షులుగా శ్రీ ఎస్. మురహరిగారు కార్యదర్శిగా ఎన్నికైనారు.

# అధిక పన్నులు

## తగ్గించాలని గుడివాడ మునిసిపల్ పౌరుల ఆందోళన

గుడివాడ, అక్టోబరు 7

నిన్న గుడివాడలో రేటుపేయర్సు కమిటీ ఆధ్వర్యాన బహిరంగసభ జరిగింది. సభకు వెయ్యిమందివరకు ప్రజలు హాజరయ్యారు. శ్రీ తిరుపతిశివప్రసాదరావు, బి. ఏ., బి. ఎల్. గారు అధ్యక్షత వహించారు.

పట్టణకమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి శ్రీ అట్లూరి సీతారామయ్యగారు మాట్లాడుతూ, పన్నులు అధికంగా వున్నాయని, ముఖ్యంగా మున్సిపాలిటీ ఏరియాలోని రైతులు అటు ప్రభుత్వానికి రెవిన్యూశిస్తులు, ఇటు మున్సిపాలిటీవారికి లాండు సెస్సులు కట్టవలసి వస్తోందని చెప్పారు.

మున్సిపాలిటీవారుఒకపద్ధతి అంటూ లేకుండా పన్నులు విధిస్తున్నారని సోదాహరణంగా వివరిస్తూ మాజీ కౌన్సిలర్ శ్రీ బొక్కా కృష్ణయ్యగారు, పద్ది మోహన్‌రావు, ఎం. ఎ, బి. ఎల్. తదితరులు మాట్లాడారు.

అధ్యక్షులు శివప్రసాదరావుగారు మాట్లాడుతూ ముఖ్యంగా మూడుసమస్యలపైన ఆందోళన చెయ్యాలన్నారు. ఒకటి ఇళ్ళపై వేసిన అధిక పన్నులు, రెండు రైతులపై అధనంగా విధించిన ల్యాండు సెస్సు. మూడు గ్రామాలలో విద్యాచ్ఛత్తి యూనిట్ కు 0-5-6 చెల్లిస్తుంటే పట్టణంలో యూనిట్‌కు 0-7-6 కడుతున్నారు. పట్టణంలో కూడా 0-5-6 కు తగ్గించాలి. వీటిపై అంతా కలిసి ఆందోళన చెయ్యాలని అధ్యక్షులు విజ్ఞప్తి చేశారు.

అధిక పన్నులను తగ్గించాలని ప్రభుత్వానికి, మునిసిపాలిటీవారికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

స్థానిక సంస్థల మంత్రి బ్రహ్మానందరెడ్డి, ముఖ్యమంత్రి సంజీవరెడ్డి ఈనెల 12 వ తేదీ గుడివాడకు వచ్చేసందర్భంలో అధిక పన్నులపై రాయితీభారం కల్పి మెమొరాండం సమర్పించాలని, ఈ నెల 20 వ తేదీ పన్నులు చెల్లించి ప్రజా ప్రతినిధులతో ఒక సమావేశం జరిపి ఒక శాశ్వత కమిటీని ఎన్నుకోవాలని మరొక తీర్మానం చేశారు.

## రామచంద్రపురం కమ్యూనిస్టు కమిటీ పునర్నిర్మాణం

రామచంద్రపురం, అక్టోబరు 4

పార్టీ పునర్నిర్మాణం సందర్భంలో రామచంద్రపురం పట్టణంలోవున్న కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సమావేశాలు వివిధ పేటలలోను జరిగేయి. క్రొత్తగా పార్టీ సభ్యులుగా తీసుకోబడిన వారిని గురించి చర్చించారు. 30 వ తేదీ సోమవారం మధ్యాహ్నం మూడు గంటలనుండి 7 గంటలవరకు పట్టణ పార్టీ జనరల్ బాడీ సమావేశం శ్రీ గరికిపాటి సూర్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను జరిగింది. వివిధపేటలనుండి సమావేశానికి 30 మంది సభ్యులుహాజరయ్యారు. కమ్యూనిస్టు నాయకులు శ్రీ పెద్దపాటి వెంకటరావుగారు ప్రస్తుత ఆర్థిక, రాజకీయ పరిస్థితులపైరిపోర్టుయిచ్చి పార్టీని, ప్రజాసంఘాలను వెంటనే పునర్నిర్మించవలసిన అవసరాన్ని తెలిపారు. పార్టీ సభ్యుల విధుల గురించి వివరించారు. అనంతరం దువ్వూరి సత్యనారాయణగారు పట్టణంలో జరిగిన పార్టీ పనిని గురించి రిపోర్టు యిచ్చారు. జనరల్ బాడీసమావేశంలో 7 గురు సభ్యులతో పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. దువ్వూరి సత్యనారాయణ, జయంతి మార్కండేయులు, గరిగిపాటి సూర్యనారాయణ, గండేటి వైణారావు, బత్తుల సత్తిరాజు, సాపిరెడ్డి శ్రీరామమూర్తి, పిల్లిచినసత్తెయ్యగార్లను ఎన్నుకున్నారు. జనరల్ బాడీ అనంతరం కమిటీ సమావేశమై పట్టణ కమ్యూనిస్టు కమిటీ కార్యదర్శిగా దువ్వూరి సత్యనారాయణగారిని ఎన్నుకొన్నారు. కమిటీ నిర్ణయంప్రకారం వివిధ పేటలలో బహిరంగ సభలు జరుగుతున్నాయి.

రాతకృష్ణ మిమన్‌వారు రామనాథపురం కళ్లుగీతప్రాంత ప్రజల సహాయార్థం ఒక సహాయకేంద్రాన్ని మధురలో నెలకొల్పారు.

# బస్సరవాణాపూర్తిగా జాతీయం చేయాలి

## విశాఖ, శ్రీకాకుళం మోటారు కార్మిక మహాసభల అభ్యర్థన

సాలూరు, అక్టోబరు 5

రాష్ట్రంలో బస్సు రవాణాను పూర్తిగా జాతీయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల సాలూరులో జరిగిన విశాఖపట్నం శ్రీకాకుళం జిల్లాల మోటారుకార్మిక ప్రథమ మహాసభలలో తీర్మానించారు.

సాలూరు మోటారు కార్మికసంఘం అధ్యక్షులు శ్రీ కె. ఎస్. శాస్త్రిగారు అధ్యక్షత వహించారు. రెండు జిల్లాలలో పలుప్రాంతాలనుండి అనేకమంది మోటారు కార్మిక ప్రతినిధులు హాజరైనారు. సాలూరులోని మోటారు కార్మికులు 600 మంది చాలా ఉత్సాహంతో పాల్గొన్నారు.

రాష్ట్ర మోటారు కార్మిక సమాఖ్య కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణగారు మహాసభను ప్రారంభించారు. మోటారు కార్మికుల ఐక్య ఉద్యమం ఫలితంగా 1954 లో ఆంధ్ర ప్రభుత్వం త్రైపాక్షిక కమిటీని ఏర్పాటు చేసింది. అది 1955 లో తన సిఫార్సులు ప్రభుత్వానికి అందజేసింది. కాని ప్రభుత్వం ఆ సిఫార్సులను అమలుజరిపించుకోనే బాధ్యత తన కార్మికులపైనే విడిచిపెట్టడం న్యాయం కాదని శ్రీ సత్యనారాయణగారు అన్నారు.

తరువాత శ్రీ సి. ఆర్. వల్లభన్‌గారు తీర్మానాలు ప్రవేశపెడుతూ- మోటారుకార్మికులు ఐక్యతతో పని చేయవలసిన అవసరం ఎంతైనా కలదని నొక్కిచెప్పారు. మాచ్‌ఖండ్ కార్మికసంఘ అధ్యక్షులు శ్రీ డి. రాజు కార్మికపతాకోత్సవం జరిపారు. శ్రీ పుల్లారెడ్డి రామమూర్తిగారు మాట్లాడుతూ కాలమానపరిస్థితులనుబట్టి బస్సు రుజమానులు తమలో పరివర్తన తెచ్చుకోవాలని కోరారు.

అధ్యక్షులు శ్రీ కె. ఎల్. శాస్త్రిగారు సభను ముగిస్తూ ఇలా చెప్పారు:

"రాజస్థాన్‌లో మోటారు కార్మికుల సమస్యలను చర్చించి అక్కడ కార్మికులు యజమానులు సామరస్యపూర్వకంగా ఒక ఒప్పందానికి వచ్చారు. ఆ విధంగా కార్మికులకు, యజమానులకు, పరిశ్రమకు కొంతమేలు చేకూరే పద్ధతి అవలంబించారు. అదేవిధంగా అన్ని ప్రాంతాలలో యజమానులు కూడ కార్మికులపట్ల తమ దృక్పథాన్ని మార్చుకోడానికి ప్రయత్నించాలి."

కార్మికుల పరిస్థితులను వివరిస్తూ యిలా అన్నారు:

"కేరళలో మొదటిసారిగా 8 గంటల పని అమలు జరుగుతోంది. అంతేగాక జాతీయం చేయబడిన అప్పట పరిశ్రమ నడుపుటకు ఏర్పాటు చేసిన మేనేజింగ్ కమిటీలో కార్మికులకు ప్రాధాన్యత యిస్తూ కార్మిక ప్రతినిధిని సికరిని తీసుకొంటున్నారు. ఈ మధ్య కేరళ ప్రభుత్వం బస్సులను కొనవలసి వస్తే ఎటువంటి బస్సులు కొనాలనే సమస్య వచ్చినప్పుడు కార్మిక ప్రతినిధి తప్ప మిగిలినవారంతా ఒక రకం బస్సులు సూచించారు. కార్మిక ప్రతినధి మాత్రం ఇంకొకరకం బస్సు సూచించడం జరిగింది. ఈ సమస్య లేక ఆఖరికి మంత్రివర్గం వద్దకు వెళ్ళితే మంత్రివర్గం చాల దీర్ఘంగా చర్చించి కార్మిక ప్రతినిధి సూచనే సరియైనదని, గిట్టుబాటైనదని నిర్ణయించారు."

## ఉరేగింపు

సభల అనంతరం సుమారు రెండు వేలమంది కార్మికులు, ప్రజలు కాగడాలతో ఊరేగింపు జరిపారు. రాత్రి నాటకం, బుర్రకథ కార్యక్రమాలు ఏర్పాటుచేయబడ్డాయి.

మహాసభలో ఆమోదింపబడిన తీర్మానాలలో కొన్ని ఇవి:

రాష్ట్రంలోబస్సురవాణానుపూర్తిగా జాతీయం చేయాలి. జీతాలుబట్వాడాలచట్టం లారీలకుకూడ వర్తింపజేయాలి. కనీసవేతనాలనుఅందరు యజమానులుఅమలుజరిపేట్లు చూడాలి. 1950 లో నిర్ణయించిన కనీసవేతనాలు నేటి పరిస్థితులకు అనుగుణంగా లేవు కాలట్టిఒక సర్వాన్ట్ సంఘాన్ని నియమించి, వేతనాలను హెచ్చించాలి. త్రైపాక్షిక కమిటీ సిఫార్సులు అన్నీ పూర్తిగా అమలు జరిగేట్లు సత్వర చర్యలు తీసుకోవాలి.

ఒరిస్సా పోలీసులు ప్రత్యేక జీపులు పెట్టుకొని కార్మికులపై అమలు జరుపుతున్న అత్యాచారాలను అరికట్టాలని ఆంధ్ర, ఒరిస్సా ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

## సాలూరు మోటారు కార్మిక సంఘ వార్షికోత్సవం

సాలూరు మోటారు కార్మికసంఘ ద్వితీయ వార్షికోత్సవం శ్రీ కె. ఎస్. శాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. ప్రజాసోషలిస్టు నాయకుడు శ్రీ కె. ఎస్. తిలక్‌గారు పతాకోత్సవం జరిపారు.

అనకాపల్లి మోటారు కార్మిక నాయకుడు శ్రీ సి. ఆర్. వల్లభన్ వార్షికోత్సవాన్ని ప్రారంభించారు.

తరువాత సాలూరు మోటారు కార్మికసంఘ కార్యదర్శి శ్రీ బి. వెంకట్రాజుగారు గత సంవత్సర కాలంలో తమ సంఘం సాధించిన విజయాలను వివరించారు.

శ్రీకాకుళం జిల్లా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ గోవిందరాజు, శ్రీ గెడ్డపు నారాయణమూర్తి, శ్రీ ఎ. సి. పట్నాయక్‌గార్లు కూడ ఈ సభలో మాట్లాడారు.

శ్రీ ఎర్రన్నగారి వందన సమర్పణంతో సభముగిసింది.

## మందుల సరఫరాలో జిల్లాబోర్డు అశ్రద్ధ

### దాడితోట పంచాయితీ అసంతృప్తి

దాడితోట, అక్టోబరు 6

అనంతపురంజిల్లా తాడిపత్రి తాలూకా దాడితోటలో ఆరువేలమంది క్రితం జిల్లాబోర్డువారు గ్రామీణ వైద్యాలయాన్ని ఏర్పాటు చేశారు. డాక్టరును కూడ నియమించారు. కాని మందులు ఒకదఫాకూడ సరఫరా చేయలేదు. ఈ విషయమై అసంతృప్తి వెలిబుచ్చుతూ స్థానిక పంచాయితీ బోర్డు అత్యవసర సమావేశంలో తీర్మానించారు.

ఏలాటి రహదారి సౌకర్యం లేక కొండల మధ్యవున్న ఈ గ్రామ వైద్యాలయానికి వెంటనే మందులు సరఫరా చేయాలని, వాస్తుబాయని, మంత్రసానిని, వైద్యాలయానికి అవసరమైన పరికరాలను పంపించాలని కోరారు.

## సభలు సమావేశాలు

శ్రీకాకుళం తాలూకా గ్రామోద్యోగుల మహాసభ యీనెల 12 వ తేదీన శ్రీకాకుళంలో జరుగుతుంది.

♦ ♦ ♦

అక్టోబరు 10 వ తేదీన పుదయం 11 గంటలకు ఒంగోలు తాలూకా వ్యవసాయ కూలీసంఘ కార్యవర్గ సమావేశం ఒంగోలులో జరుగుతుంది. సమావేశం రాత్రి 8 గంటకు వుంటుంది.

♦ ♦ ♦

గుంటూరుజిల్లా కిసాన్ కార్యకర్తల కాన్సిల్ సర్వసభ్య సమావేశం 10 వ తేదీ గురువారం సాయంత్రం 2 గంటలకు ఐ. గోవిందరావుగారి పాగాకు గోడౌన్(రేలుపేట)లో జరుగుతుంది.

♦ ♦ ♦

దివితాలూకా కమ్యూనిస్టుకమిటీ సమావేశం 10 వ తేదీ సాయంత్రం 2 గంటల నుండి చల్లపల్లిలో జరుగుతుంది.

♦ ♦ ♦

అక్టోబరు 18 వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుండి తాలూకా కమిటీ విస్తృత సమావేశం తిరువూరు పార్టీ ఆఫీసులో జరుగుతుంది. రాష్ట్ర పార్టీ నాయకులు శ్రీ కడియాల గోపాలరావుగారు హాజరవుతారు. నేటి రాజకీయ పరిస్థితి ప్రజా సమస్యలు, పార్టీ పునర్నిర్మాణాన్ని గురించి చర్చించి కార్యక్రమం రూపొందించుకోవలసి వుంది. కాన సభ్యులందరూ సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కార్యదర్శి శ్రీ సుంకర వీరభద్రరావుగారు తెల్పుతున్నారు.

# లేఖలు

## దక్షిణ రాష్ట్రాల ఎన్. జి. ఓ. ల సభ

మహాశయా,

దక్షిణ రాష్ట్రాల ఎన్. జి. ఓ. ల మహాసభ (హైద్రాబాద్) ప్రారంభోత్సవాన్ని గురించి మీ దినపత్రికలో సెప్టెంబరు 29 వ తేదీన ప్రచురించిన వార్త చదివాము. మన ముఖ్యమంత్రి ఉపన్యసించడానికి లేవగానే సభికులు ప్రదర్శించిన ఉత్సాహాన్ని మీ విలేఖరి "హీరోయిన"గా చిత్రించడం మాకు ఆశ్చర్యం గొలిపింది. అప్పటి పరిస్థితిని మీ విలేఖరి సరిగా అర్థంచేసుకోలేదు.

ముఖ్యమంత్రి ఈసభలో మాట్లాడుతున్నంత సేపు సభికులు హర్షం వెలిబుచ్చారు. ఈ విషయాన్ని మీ పత్రికలో సరిగా వేసివుండవలసింది.

ఇట్లు,
ఎ. సత్యనారాయణమూర్తి,
అధ్యక్షుడు,
ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం, హైద్రాబాద్.

## సర్వీసు కమిషన్ పరీక్షలు

మహాశయా,

వారంరోజులక్రితం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ ఒక ప్రకటన చేసింది. అందులో పోటీ పరీక్షలు డిసెంబరులో జరుగుతాయని బి. ఎ. స్టాండర్డు, ఇంటర్ స్టాండర్డు రెండు రకాలుంటాయనీ తెలిపారు. ఒక్కొక్క గ్రూపులోను అనేక తరగతులున్నాయి. దరఖాస్తులకు ఆఖరుతేదీ అక్టోబరు 25 అని ప్రకటించారు. పై ప్రకటన చూసిన తరువాత అనేక అనుమానాలు కలుగుతున్నాయి. 28 వ తేదీ సెప్టెంబరులో దరఖాస్తులు గడువు ఆఖరయ్యే విధంగా కొన్నాళ్ళక్రితం ఒక ప్రకటన వెలువడింది. అందులో కూడా పరీక్షలు డిసెంబరులోనే జరుగుతాయన్నారు. అటువంటప్పుడు మొన్న అప్లికేషన్లు పెట్టినవారు మరల పెడితే రెండుకోట్ల పరీక్షలు ఒకసారే హాజరుకావడం ఎలా? ఏదో ఒకదాన్ని వదలుకోవలసిందేనా? ఒకవేళ మొదటిదాన్ని వదలితే అప్పుడు కట్టిన రు. 10/- లను రెండో పరీక్షకు జమ పరుచుకుంటారా? బి. ఎ., ఇంటర్ పరీక్షలలో పాస్టు మార్కులేవో పోగొట్టుకొని మొన్న సెప్టెంబరు పరీక్షలకు వెళ్ళినవారు చాలామంది ఉన్నారు. సెప్టెంబరు పరీక్షా ఫలితాలను యూనివర్సిటీ నవంబరుమొదటివారంలో ప్రకటిస్తాయి. కాని అప్లికేషన్ల శాఖరుదినం ఈ నెల 25 అన్నారు. ఇటువంటి వారి సహాయార్థం ఈ తేదీని నవంబరు వరకు పొడిగిస్తే వీరందరూ తాము ఏస్టాండర్డుకు పనికివస్తారో నిర్ణయించుకుంటారు గదా? ఈ విషయాలను వెంటనే విశద పర్చాలని కోరుతున్నాను.

ఒక విద్యార్థి,
కావలి.

## గ్రంథాలయ ఉపసంఘ నివేదిక ప్రకటిస్తారా?

మహాశయా,

ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటి నుండి రాష్ట్రం మంతటికిని ఒకే గ్రంథాలయ శాసనము వుండవలయును. కాని ప్రస్తుతము ఆంధ్రప్రాంతములో నుదరాను గ్రంథాలయ శాసనము, తెలంగాణా ప్రాంతములో హైదరాబాద్ గ్రంథాలయ శాసనము అను లలో నున్నవి. ఈ రేవ్వేరు, విభిన్న గ్రంథాలయ శాసనములను సమన్వయపరచి, సరికొత్త గ్రంథాలయ శాసనమును రూపొందించుట ప్రభుత్వవిధి.

ఇటీవల హైదరాబాద్‌లో ఆంధ్ర గ్రంథాలయసమితి, తెలంగాణా గ్రంథాలయ సలహాసమితివారు సంయుక్తముగా సమావేశమై నూతన ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ శాసనమును తయారు చేయవలసినదిగా ఒక ఉపసంఘమును నియమించిరి. ఆ ఉపసంఘమువారు సమావేశమై ఒక నివేదికను ప్రభుత్వమునకు సమర్పించినట్లు తెలియుచున్నది. ఈ నివేదికను పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చేముందు ప్రభుత్వమువారు ప్రజాభిప్రాయమును కూడ ప్రకటించుట సమంజసము.

ఇట్లు,
చందూరి అప్పారావు.
కావలి.

## బాంబు ప్రేలుడుల సందర్భంలో

అరెస్టయిన హరిని కాశ్మీర్ ప్రభుత్వం హస్యంగా విచారిస్తుంది.


పక్షవాతములకు చికిత్స

బంటిపిల్లల, పెద్దల పక్ష, వాత, తిమ్మిరి, సర్వాంగ వాతములు ఏ దశలో నున్నను తుదర్చబడును

పోలియో ఆస్పత్రి

పున్నమ్మదోట, విజయవాడ-2

శులేఖా పెన్ సంతృప్తి నిచ్చును

SULEKHA

SOLD EVERYWHERE

సోల్ డిస్ట్రిబ్యూటర్లు

పెన్‌మెన్స్ ఇండస్ట్రియల్ సర్వీసెస్,

కాందివ్లి, బొంబాయి-3, యస్ డి

లోకల్ సేల్స్:

10, షామ్‌సేట్ వీధి, బొంబాయి - 2


## టెండరు నోటీసు

గుంటూరు తాలూకా నూతక్కి గ్రామపంచాయితీ హద్దులోనిబజార్లకు కల్‌వర్టులు కట్టుటకు ఎస్టిమేట్లు తయారు కాబడినవి. సదరు పనులకు 5% చొప్పున డిపాజిట్ చెల్లింపవలెను. సదరు స్కీంకవర్లు పంచాయితీ అధ్యక్షులవారి ఎదుట ది 12-10-57 వ తేదీ సాయంత్రము 4-30 గంటలకు బహిరంగ పర్చబడును. సదరు ఎస్టిమేట్ల వివరములు ఆఫీసుపని చేయు కాలములో తెలిసికొన వచ్చును.

కల్‌వర్టు 1 కి ఎస్టిమేటు మొత్తము రు 400/-.

మొత్తము 6 కల్‌వర్టులు, 1 రిటైనర్ ఎస్టిమేటు రు 150/-.

(సం.) భీమిరెడ్డి వెంకటరెడ్డి,
ప్రెసిడెంటు,
నూతక్కి పంచాయితీబోర్డు

## కావలెను

ఈక్రింది అర్హతలున్న అభ్యర్థుల నుండి విజయవాడలోని గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్‌లో కార్యదర్శిగా పనిచేయుటకు 24-10-1957 తేదీలోగా ప్రెసిడెంటు గారికి దరఖాస్తులు చేరవట్లు పంపవలయునని కోరడమైనది. వైతేవీ తర్వాత చేసు దరఖాస్తులు చెల్లజేరవు

అర్హతలు: ఒక కన్నయిజుడ్ యూనివర్సిటీ యొక్క బి ఏ, బి. కామ్; బి. యస్ సి. డిగ్రీప్యాసైన వారైవుండాలి. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కామర్స్ మద్రాసు, లేక సెంట్రల్ కో-ఆపరేటివ్ ఇన్‌స్టిట్యూట్ మద్రాస్ లేక తదితర సంస్థలలో జరుపబడ్డ ట్రెయినింగ్ పూర్తిచేసినవారుగాని, బుక్‌కీపింగ్, బ్యాంకింగ్, కో-ఆపరేటివ్ మరియు 

# కమ్యూనిస్టుపార్టి నిర్మాణంలో మార్పులు

## ఢిల్లీలో ప్రారంభమైన కేంద్రకమిటీ సమావేశంలో ప్రధానచర్చనీయాంశం

న్యూఢిల్లీ, అక్టోబరు 7

భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సమావేశం నేడిక్కడ ప్రారంభమైంది. పాల్ఘాట్‌లో జరిగిన పార్టీ మహాసభ అనంతరం జరుగుతున్న అత్యంత ప్రాధాన్యతగల సమావేశంగా దీనిని పరిగణిస్తున్నారు.

జనరల్ ఎన్నికలు జరిగి ఆరుమాసాలకు పైగా అయింది. దేశంలో మొట్టమొదట సారిగా ఒక రాష్ట్రంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. కమ్యూనిస్టులు ఒక రాష్ట్రంలో మరిపాలనా బాధ్యతను నిర్వహించుతున్నారు. తితిమ్మరాష్ట్రాలలో ప్రతిపక్ష పాత్రను నిర్వహించుతున్నారు. తత్ఫలితంగా ఏర్పడిన పరిస్థితులను, జనరల్ ఎన్నికల అనంతరం జరిగిన వివిధఘటనలను దృష్టిలో వుంచుకొని వివిధరంగాలలో పార్టీ కార్యకలాపాలను కేంద్రకమిటీ సమీక్ష చేయదలచింది.

దేశంలో నేడున్న పరిస్థితుల దృష్ట్యా, తాను నిర్వహించ వలసిన శాత్రి దృష్ట్యాపార్టీ నిర్మాణంలో ప్రధానమైన మార్పులను త్వరితగతిని తీసుకొని రావలసిన అవసరము కలదని కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం భావించుతోంది.

అందువలన ఈ సారి కేంద్రకమిటీ సమావేశంలో అన్ని సమస్యలకంటే పార్టీ నిర్మాణానికి సంబంధించిన సమస్యే ప్రధాన చర్చనీయాంశంగా వుండగలదని తెలుస్తోంది. ఈ సందర్భంలో కేంద్ర కమిటీ తీసుకొనే నిర్ణయాలను పార్టీ సభ్యులందరు చర్చకు పెడతారు. మూడు నెలల అనంతరం కేంద్ర కమిటీ విస్తృత సమావేశం జరుగుతుంది. ఆ సమావేశంలో కేంద్ర కమిటీ నిర్ణయాలను మూడు నెలపాటు పార్టీ శాఖలన్నీ జరిపిన చర్చలదృష్ట్యా అవసరమైన సవరణలతో ఆమోదిస్తారు.

పార్టీ నిబంధనావళిలో ప్రధానమైన మార్పులను కేంద్ర కమిటీ సూచించగలదని తెలుస్తోంది. గతంలో జరిగిన కేంద్రకమిటీ సమావేశంలో ప్రాథమిక యూనిట్‌ను ఇకనుండి పెల్లు రూపంలోగాక పార్టీ శాఖ రూపంలో నిర్మించాలని సూచించారు. ఇంక యిప్పుడు వైకమిటీల నిర్మాణంలోకూడా మార్పులను తీసుకొనగలగాలను కొంటున్నారు. పార్టీ విధానాన్ని రూపొందించే సందర్భంలో మెచ్చుచుండి పార్టీ కార్యకర్తలపాత్ర వుండాలన్న సూత్రాన్ని ఆధారం చేసుకొనే ప్రధానంగా ఈ మార్పులను చేయదలచారని తెలుస్తోంది. పార్టీ పైనుండిన కార్యక్రమాలను శక్తివంతంగా నిర్వహించడానికి చిన్న యూనిట్లు వుండాలేకకూడా ఒక ప్రధానాంశం.

పార్టీ కేంద్ర కమిటీ, పాలిట్‌బ్యూరోలు నిర్వహించాల్సిన విధులను పూర్తిగా మార్చివేస్తారు. పార్టీ పథకాలను నిర్ణయించే కేంద్ర కమిటీ ఇప్పటికంటే విస్తృతం చేయబడుతుంది.

ఈసారి కేంద్రకమిటీ సమావేశంలో చర్చకువచ్చే ప్రధాన రాజకీయ సమస్య పంచవర్ష ప్రణాళిక, ద్వితీయ ప్రణాళికను అమలుజరపడంలో ఎదుర్కొనవలసిన సంక్షోభ పరిస్థితులను గురించి కమిటీ పూర్తిగా చర్చించుతుంది. ఆ తరువాత రాజభాషా కమిషన్ నివేదికపై వివిధరాష్ట్రాలలో వున్న అభిప్రాయాలను సభ్యులు సమావేశంలో తెలుపుతారు.

ఇటీవల ఎల్‌వాలో జరిగిన అఖిలపక్ష గ్రామదాన పరిషత్తుకై తయారుచేయబడిన ఒక నివేదికను కూడా కేంద్ర కమిటీ పరిశీలించుతుంది. తిరువాన్ సమావేశంలో కమ్యూనిస్టుపార్టీ తరపున డాక్టర్ జడ్. ఎ. అహమ్మద్, నంబూద్రిపాదులు పాల్గొన్నారు.

ఈ సమావేశంలో శ్రీ నంబూద్రిపాద్ హాజరు కాలేకపోతున్నారు. ప్రస్తుతం నంబూద్రిపాద్ పాలిట్ బ్యూరో మూడురోజుల సమావేశంలో పాల్గొన్నతరువాత అత్యవసర కార్యక్రమాలు వుండటంవలన కేరళకు వెళ్ళిపోవలసి వచ్చింది.

సోవియట్ సోషలిస్టువిప్లవం 40 వ వార్షికోత్సవాలు నవంబరు 7 వ తేదీన మాస్కోలో పెద్దఎత్తున జరుగబోతున్నాయి. ఆ ఉత్సవాలలో పాల్గొనేందుకు ప్రపంచంలోని అన్ని దేశాలనుండి ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు వెళ్ళబోతున్నారు. భారతదేశాన్నుండి వెళ్ళవలసిన ప్రతినిధి వర్గాన్ని ఈ సారి కేంద్రకమిటీ సమావేశంలో ఎన్నుకొంటారు. భారత ప్రతినిధివర్గానికి శ్రీ అజయ్ ఘోష్ నాయకత్వం వహించవచ్చునని తెలుస్తోంది. (వి. పి. ఎ)

## రష్యా శాస్త్రవేత్తలకు భారత కమ్యూనిస్టుపార్టీ జే జే లు

న్యూఢిల్లీ, అక్టోబరు 7

ప్రపంచంలో మొట్టమొదటి సారిగా అంతరిక్షంలోకి కృత్రిమ ఉపగ్రహాన్ని జయప్రదంగా పంపగలిగిన సోవియట్ శాస్త్రవేత్తల సృజనాత్మక కృషికీ, సోవియట్ మహాప్రజలకూ తమ జేజేలను తెలుపుతూ ఇక్కడ సమావేశమవుతున్న భారత కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ నేడొక తీర్మానం చేసింది.

ప్రపంచాన్ని జయించడంలో సోవియట్ శాస్త్రవేత్తలు బ్రహ్మాండమైన పురోగమనాన్ని సాధించగలిగారని ఆ తీర్మానంలో పేర్కొన్నారు.

ప్రపంచ విజ్ఞాన శాస్త్రానికీ, మానవ విజ్ఞానానికీ సోవియట్ శాస్త్రవేత్తలు గొప్పగా తోడ్పడ్డారని ఆ తీర్మానంలో తమ హృదయపూర్వకమైన అభినందనలు తెలియజేశారు.

# ఆస్ట్రేలియాలోపలు తావుల్లో చిన్నారి చందమామ

మెల్బోర్న్, అక్టోబరు 7

తూర్పు ఆస్ట్రేలియాలో నేడు నేలాదిప్రజలు చిన్నారి చందమామను చూశారు.

అది కాంతివంతమైన నక్షత్రంలాగా కనిపించిందనీ బాగా ఎత్తున ఎగిరే జెట్ విమానంలాగా పయనించిందనీ ఒకరన్నారు.

మెల్బోర్న్‌లోనూ, సిడ్నీలోనూ ఇంటికప్పులెక్కి చాలమంది ఈ చిన్నారి చందమామను చూచారు. మెల్బోర్న్‌లో ఇది నిమిషం కన్నా ఎక్కువసేపే కనిపించింది. సిడ్నీలో అరనిమిషంసేపు కనిపించింది.

శాస్త్రజ్ఞులు శక్తివంతమైన దూరదర్శిని, రేడియో యంత్రాలద్వారా దానిమార్గాన్ని కనిపెట్టారు.

నిన్నరాత్రి అదుర్చిలియంత్రాలతో ఈ చిన్నారి చందమామను రెండు సార్లు చూసినట్లు హాంకాంగ్‌లో అమెరికా విమాన అధికారి ఒకరు ప్రకటించారు.

కొలెజ్ హార్బర్‌లో 19 ఏళ్ళ బాలుడొకడు తెల్లవారు జామున మామూలు కంటితోనే దీన్ని చూడగలిగాడు. ఇతడు చూసినట్లు చెపుతున్న సమయానే రేడియోలో సిగ్నల్స్ వినవచ్చాయని అధికారులు ధృవపరిచారు.

న్యూ కొలెడోనియాలో ఒక ఇంజనీరు నిన్న ఉదయం నౌకా దుర్బిణితో చిన్నారి చందమామను చూడగలిగారు.

దక్షిణ పసిఫిక్‌లో ప్రతి 96 నిమిషాలకు రేడియో సిగ్నల్స్ స్పష్టంగా వినవస్తున్నాయి.

అలాస్కాలోని భూభౌతిక పరిశోధనాగారాధిపతి డాక్టర్ గోడ్డక్ లిటిల్ నిన్న చిన్నారి చందమామను చూశారు.

ఆలిండియా రేడియోవారు కర్ణాటక సంగీతంలో జరిపిన పోటీలలో విజయవాడవారు ముగ్గురు ప్రథములుగా గెలుపొందారు. వారి పేర్లివి:

గాత్రం: శ్రీ ఎన్. సి. వి. జగన్నాథాచార్యులు.

యంత్రం: వైలిన్:- శ్రీ దుర్గా ప్రసాదరావు.

మురళి: శ్రీ పి. సీతారాం.

# నాగార్జునసాగర్‌లో 25 వేలమంది సమ్మె

హైద్రాబాదు, అక్టోబరు 7

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న 25 వేల మంది కార్మికులు నేడు సమ్మె చేసినట్లు ఇక్కడికి సమాచారం చేరింది.

ఇక్కడి కార్మికసంఘం భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు ఆధ్వర్యాన వుంది. అధికారులు కార్మికుల బోర్కులను మన్నించనందువల్ల వారు సమ్మెకు పూనుకున్నారు.

నెల్లెంబరు 23 నుంచి 30 వరకు వీరు నిరసనవారం జరుపుతారు. కార్మిక సంఘంలో పనిచేస్తున్నందువల్ల అధికారులు కొందరు కార్మికులను తొలగించారనీ ఆ కార్మికులను తిరిగిపనిలోకి తీసుకోవాలనీ జీతాలస్కేళ్ళు సమానంగావుండాలనీ సాధ్యమైనంతత్వరలో రిక్రూటుమెంటు ఉండరాదనీ గెజిటెడ్ హోదాలో కార్మికులకు జీతం రూపు నెలకు ఇవ్వాలనీ కాంటాడిపోలు నెలకొల్పాలని కార్మికులకు విద్యా వైద్య సౌకర్యాలు కల్పించాలనీ వారు కోరుతున్నారు.

## ప్రపంచ ట్రేడ్ యూనియన్ ఫెడరేషన్ మహాసభ

### లీప్జిగ్‌లో ప్రారంభం

బెర్లిన్, అక్టోబరు 6

ప్రపంచ ట్రేడ్‌యూనియన్ ఫెడరేషన్ మహాసభ నేడు లీప్జిగ్ (తూర్పు జర్మనీ)లో ప్రారంభమైంది. 16 దేశాల నుంచి 150 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరైనారు.

అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. ఏ. డాంగే ఈ సభలో ప్రసంగిస్తూ, ఆసియా, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలలో వ్యవసాయకూలీల దేశ జనాభాలో అత్యధికసంఖ్య అని అన్నారు. కార్మిక వర్గానికి వారే మిత్రులని చెప్పారు.

అయితే వ్యవసాయకూలీలకు సరియైన నిర్మాణవ్యవస్థలేదు. కార్మిక సంఘాలు వ్యవసాయకూలీల సంఘాల నిర్మాణానికి తోడ్పడాలని శ్రీ డాంగే ఉద్బోధించారు. తోటకార్మికుల విషయమై కూడా శ్రద్ధవహించాలన్నారు.

## హైద్రాబాద్‌లో ఉపగ్రహ సంకేతాలు

హైద్రాబాదు, అక్టోబరు 7

హైద్రాబాదులో నేటి రాత్రి చిన్నారి చందమామను చూడ్డానికి చాలామంది ఆకాశమంతా కళ్ళతో గాలించారు కాని లాభంలేకపోయింది. ఈ చిన్నారి చందమామ హైద్రాబాదు మీదనుంచి నేటిరాత్రి 9-49 గంటలకు పయనిస్తుందని మాస్కో రేడియో ప్రకటించింది.

నిజామియా నక్షత్రశాలలో శాస్త్రజ్ఞులు శక్తివంతమైన దూరదర్శినితో ఆకాశాన్నంతనీ గాలించారు. కాని చిన్నారి చందమామ ఆచూకీ దొరకలేదు.

ధ్వని సంకేతాలు రాత్రి 9-50 నుంచి 10-5 గంటలవరకూ వినిపించాయని ఆలిండియా రేడియో హైద్రాబాదు కేంద్రంవారు చెపుతున్నారు. అయితే ఇవి నిన్నటికన్నా నేడు మందంగా వున్నాయంటున్నారు.

కేలాదిప్రజలు నేటిరాత్రి దాదాపు అర్ధరాత్రివరకూ హైద్రాబాదులో ఆకాశంవైపు దృష్టినిసారించి కూర్చున్నారు.

# ఉపగ్రహంతోపాటు దాన్ని కొనిపోయిన రాకెట్ కూడా భూమిచుట్టూ పరిభ్రమణ

## —మాస్కో రేడియో వెల్లడి

లండన్, అక్టోబరు 7

రష్యన్ శాస్త్రజ్ఞులు అంతరాళంలోకి పంపిన చిన్నారి చందమామతోపాటు దాన్ని అక్కడికి కొనిపోయిన రాకెట్ కూడా భూమిచుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్నదని నేడు మాస్కో రేడియో ప్రకటించింది.

ఉపగ్రహాన్ని 560 మైళ్ళకు కొనిపోయేటప్పుడు చివరిదశలో ఈ రాకెట్‌ను ఉపయోగించారు.

ఉపగ్రహం ఏ యెత్తున పరిభ్రమిస్తున్నదో దాదాపు అదే ఎత్తునుంచి ఈ రాకెట్‌కూడా భూమిచుట్టూ తిరుగుతున్నదని మాస్కో రేడియో ప్రకటించింది. చిన్నారి చందమామకీ ఈ రాకెట్‌కీ దాదాపు 625 మైళ్ళదూరం వుంటుందనీ ఈ దూరం క్రమంగా పెరుగుతుందనీ కూడా మాస్కో రేడియో ప్రకటించింది.

గ్రీన్విచ్ కాలమానం ప్రకారం నేడు 15 గంటలకు ఈ చిన్నారి చందమామ భూమిచుట్టూ నలభైసార్లు తిరిగి వచ్చింది.

## ఉపగ్రహం ధ్వనులు క్రమంగా మందగిస్తున్నట్లు

### బి. బి. సి. ఇంజనీర్ల కథనం

లండను, అక్టోబరు 7

కృత్రిమ ఉపగ్రహంనుంచి వెలువడే ధ్వనులు ఇప్పుడు బాగా మందగించినట్లు, వాటిని ప్రసారం చేసే యంత్రాలు దెబ్బతిన్నట్లు కనిపిస్తున్నదని బి. బి. సి. ఇంజనీర్లు నేడు అన్నారు.

గ్రీన్విచ్ కాలమానం ప్రకారం నేడు 18 గంటలనుండి 18-27 గంటల వరకూ ఈధ్వనులు స్పష్టంగా వినిపించాయని వారంటున్నారు. ఇవి 15 మీటర్లబాండుమీద 20 మెగాసైకిల్స్‌లో మాత్రమే వినిపిస్తాయంటున్నారు.

ఈ కృత్రిమ ఉపగ్రహం భూమినుంచి 560 మైళ్ళ ఎత్తున తిరుగుతున్నదనీ ఈ ఎత్తు ఎల్లప్పుడూ ఒకేలాగ వుంటున్నదనీ వీరు అంచనా వేశారు.

## కృష్ణాజిల్లాలో నీటిఎద్దడి

### ఆనకట్టవద్ద నీటిమట్టాన్ని పెంచడానికి చర్యలు

విజయవాడ, అక్టోబరు 8

ఆనకట్టవద్ద కృష్ణలో నీటిమట్టాన్ని 6.7 అడుగులనుండి 7 అడుగులకు పెంచడానికి యింజనీర్లు తగు చర్యలు తీసుకుంటున్నారు. బహుశా నేటి సాయంకాలానికే కృష్ణ నీటిమట్టం పెరగవచ్చు.

కృష్ణాజిల్లాలో కవుతరం సబ్‌డివిజన్‌లోను, గోపవరిగుంట ఎగువ ప్రాంతాల్లోను వర్షాలు కురవక, కాలువల్లో నీరు పారక నీటిఎద్దడి ఏర్పడింది. గోపవరిగుంటలాకువద్ద నీటిమట్టం 8.2 అడుగులు వుంటేగాని లాకు ఎగువప్రాంతాలకు నీరుపారదు. ఈ పరిస్థితిని గూర్చి వివరించగా కృష్ణలో నీటిమట్టాన్ని పెంచడానికి ప్రయత్నిస్తున్నామని విజయవాడ సర్కిల్ సూపరింటెండింగ్ యింజనీర్ శ్రీ సి. ఆర్. కృష్ణారెడ్డిగారు 'విశాలాంధ్ర' విలేఖరికి తెలిపారు. ప్రస్తుతం కృష్ణలో నీటిమట్టం 6.7 అడుగులున్నది. దీన్ని 7 అడుగులకు పెంచుతారు. నీటిమట్టాన్ని పెంచే విషయమై శ్రీ రెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ చీఫ్ యింజనీర్‌తో సంప్రదింపులు జరుపుతారు.

హైద్రాబాద్‌లో జరిగే టెక్నికల్ అడ్వయిజరీ కమిటీలో పాల్గొనేందుకు శ్రీ రెడ్డిగారు యివాళ సాయంకాలం బయలుదేరి వెళ్తున్నారు.

గంగినేని శివార్లలోని ప్రజలు ఒక చెరువును త్రవ్వించమని పెట్టుకున్న విజ్ఞప్తిని గూర్చి అడుగగా ఆ విషయాన్ని పరిశీలించగలమన్నారు.

కృష్ణానదిమీద నిర్మించబడుతున్న బారేజ్ అనుకున్న కాలానికి పూర్తి కాకలదనీ, వచ్చే సంవత్సర ప్రారంభంలో రోడ్డు తెరవబడగలదనీ అన్నారు.

బుడమేరు డైవర్షన్ కెనాల్ పని కూడా చురుకుగా సాగుతున్నదనీ,

## రష్యా విజయానికి అమెరికా పత్రికల ఆందోళన

న్యూయార్క్, అక్టోబరు 7

రాకెట్ ప్రయోగంలో సోవియట్ సాధించిన ఘనవిజయానికి ఆందోళన వెల్లడిస్తూ న్యూయార్క్ పత్రికలు నేడు సంపాదకీయాలు రాశాయి. "మానవజాతి మనగడకు పోటీ", "సర్వనాశనానికి సూచిక" "పుష్‌బటన్ యుద్ధంలో క్రెమ్లిన్ పైచేయి" అని శీర్షికలు పెట్టాయి.

"శాస్త్రవిజ్ఞాన అద్భుతాలను అక్రమమైన పనులకు వినియోగిస్తే, మానవ నాగరికత ఎదుర్కొనే ఘోర ప్రమాదం ఇప్పుడు స్పష్టమవుతున్నది. విశ్వాంతరాళాన్ని మానవుడు జయించడం జరిగేకొద్దీ యుద్ధం పూర్వుల క్రీడావినోదంగా తయారవుతుంది." అని న్యూయార్క్ పోస్టు రాసింది.

జేళలోని మేధావులను ఒకచోట చేర్చి మనుష్యుల కృషి జరిపించడం అవసరమని, "జర్నల్ అమెరికన్" పత్రిక హెచ్చరించింది.

ఉపగ్రహ కార్యక్రమంలో రష్యాతో పోటీ చేస్తున్నట్లు మేము ఎన్నడూ భావించలేదు అని అమెరికా ప్రభుత్వం చేసిన ప్రకటనను ప్రస్తావించి న్యూయార్క్ హరల్డ్ టెలిగ్రాం ఇలా రాసింది:

"మనం తప్పకుండా పోటీచేస్తూనే వున్నాం. బహుశా ఇదిమానవజాతి మనుగడకోసం పోటీగావచ్చు. ఉపగ్రహాన్ని ఆకాశంలో వదలాలంటే, మిస్సైల్ రాకెట్లు కావాలి. ఖండాంతర మిస్సైల్ వాటిలో అంతిమ సాధనమని చెప్పవచ్చు. ఇందులో పైచేయిగావున్న దేశం ప్రపంచంపై సైనిక ఆధిపత్యాన్ని సంపాదించగలదనడంలో సందేహం లేదు."

## భాషాభివృద్ధికి పత్రికల కృషి

### 'మాతృభూమి' సంపాదకుని వివరణ

కొట్టాయం, అక్టోబరు 7

పత్రికారచనకూ, సాహిత్యానికి అతి సన్నిహితమైన సంబంధం వలదని కేరళ సాహిత్యపరిషత్ సమావేశంలో ప్రసంగిస్తూ "మాతృభూమి" పత్రికా సంపాదకుడు శ్రీ కె. పి. కేశవమీనన్ అన్నారు.

కేరళ సాహిత్య పరిషత్‌లో పత్రికా రచనకు సంబంధించిన సమావేశంలో అధ్యక్షోపన్యాసం యిస్తూ ఇలా అన్నారు:

భాషల అభివృద్ధికి పత్రికలు ఎంతో కృషి చేయవలసి వుంది. దాదాపు ప్రతిరోజూ కొత్తభావాలు ప్రపంచంలో తలెత్తుతూ వుంటాయి. వాటన్నింటినీ పత్రికా పాఠకులకు తెలియజేసేందుకు పాత్రికేయులు నూతన పదాలను సృష్టించవలసివుంది. భాష అందరికీ సంబంధించిన సొత్తు. దానినిఅభివృద్ధి చేసే బాధ్యత అందరిదైనావుంది.

ఆ తరువాత ఆయన నేటి ప్రజాస్వామిక వ్యవస్థలో పత్రికల, పాత్రికేయుల కర్తవ్యాలను గురించి వివరించారు. ప్రజల క్షేమంకోసం స్వతంత్ర దినపత్రికలను హెచ్చుగా స్థాపించవలసిన ఆవశ్యకతను గురించి కూడా ఆయన చెప్పారు.

సమావేశాన్ని 'దక్కన్ హెరాల్డు' (బెంగుళూరు) పత్రికా సంపాదకుడు శ్రీ పాలన్ జోసఫ్ ప్రారంభించారు. పత్రికా రచనను ఉత్తమపద్ధతులలో అభివృద్ధి చేయాలని ఆయన తన ప్రసంగంలో వుద్బోధించారు. పత్రికారచనలో కేరళ రాష్ట్రం చాలవరకు ముందడుగు వేసిందని ఆయన అభినందించారు. కేరళలో వార్తాపత్రికలను చదివేవారి సంఖ్య చాల హెచ్చుగా వున్నదని మెచ్చుకున్నారు.

## వార్సా పరిస్థితి

వార్సా, అక్టోబరు 7

సాంస్కృతిక ప్రాసాదంవద్ద గుమిగూడిన 3 వేల మంది ప్రదర్శకులను నేడు వార్సాపోలీసులు చెదరగొట్టారు. చాలమందిని అరెస్టు చేశారు. ప్రదర్శకులలో అల్లరి జనం చాలా మంది వున్నారు.

ఇదివరలో అరెస్టుచేసినవిద్యార్థులను ఇప్పుడు విడుదలచేశారు.

# గోవా సరిహద్దులో సాయుధ సంఘర్షణ

## భారత పోర్చుగీస్ సైనికులమధ్య

కార్వార్, అక్టోబరు 7

భారతీయ భూభాగంలో గత రాత్రి మైంగినీ సమీపంలోని కావలి చౌకీవద్ద పోర్చుగీస్ సైనికులకూ భారతీయ సైనికులకూమధ్య సాయుధ సంఘర్షణ జరిగింది. తుపాకులు కాల్చుకొన్నారు.

ఈ సాయుధసంఘర్షణలో ఒక పోర్చుగీస్ సైనికుడు మరణించాడు. భారతీయ సాయుధ రిజర్వుపోలీసు దళానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ సిద్ధలింప్పతు పాకి కాల్పులకు గాయపడ్డాడు. అతనిని వెంటనే కార్వార్ సివిల్ ఆసుపత్రిలో చేర్చారు.

మరణించిన పోర్చుగీస్ సైనికుని శవాన్ని భారత భూభాగంలోనే విడిచిపెట్టి పోర్చుగీసు సైనికులు పలాయనం చిత్తగించారు.

గోవా సరిహద్దులో ఉభయపక్షాల కావలిసైనికుల మధ్య సాయుధ ఘర్షణ జరగడం ఇదే మొదటిసారి.

అధికారులు తెలిపిన వివరాలను బట్టి ఘర్షణజరిగిన పరిస్థితులివి:

మైంగినీవద్ద మామూలుగానే నలుగురు భారతీయసైనికులు కావలి డ్యూటీలో వున్నారు. రాత్రి సుమారు 10 గంటల సమయంలో మనుష్యుల మాట్లాడుకొంటున్న ధ్వని వినపడింది. వస్తువులను దొంగలించేందుకు చేరవచ్చే వారనే భావంతో దూరంగా కనపడిన మనుష్యులను 'అక్కడే నిలబడి వుండవలసిందిగా భారతీయ కావలి సైనికులు హెచ్చరిక చేశారు.

భారతీయ భూభాగంలో మూడు గజాల మైళ్లదూరం చొచ్చుకొని వచ్చిన అయిదుగురు పోర్చుగీస్ సైనికులు యాభైగజాల దూరంలో నుండే భారతీయ పోలీసులపై కాల్పులను ప్రారంభించారు. ఆత్మరక్షణకై భారతీయ సైనికులు ఎదురు కాల్పులను సాగించారు. భారతీయ సైనికుల కాల్పులకు తట్టుకోలేక పోర్చుగీస్ సైనికులు, చనిపోయిన తమ సహచరుని శవాన్ని సహితం భారతీయ భూభాగంలోనే విడిచిపెట్టి పలాయనం చిత్తగించారు.

## రైల్వే అభివృద్ధి పథకాలు

### శ్రీ జగజీవన్ రామ్ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబరు 7

రెండో పంచవర్ష ప్రణాళికాలంలో రైల్వే అభివృద్ధి పథకాలు అమలుజరపటానికి 142 కోట్లరూపాయల ఖర్చవుతుందని రైల్వే మంత్రి శ్రీ జగజీవన్ రామ్ నేడిక్కడ పత్రికా విలేఖరుల సమావేశంలో ప్రకటించారు.

మొదటి పంచవర్ష ప్రణాళిక ముగింపు సమయానికి జరిగిన రైలు రవాణాకన్నా అదనంగా 6 కోట్ల టన్నుల సరుకులను రైళ్ళద్వారా రెండో ప్రణాళికా కాలంలో రవాణా చేస్తామని ఆయన తెలిపారు.

# అమెరికన్ రాకెట్ ప్రయోగం

## త్వరలో జరుగుతుందట

వాషింగ్టన్, అక్టోబరు 7

భూమిపైన వేయిమైళ్ళ ఎత్తునుంచి 4 టేలమైళ్ళ ఎత్తువరకూ పోగల రాకెట్‌ను అమెరికా కదలలోవున్నదని, విమానశాఖ ప్రతినిధొకరు తెలియజేశారు. ఈ ప్రయోగం పసిఫిక్ సముద్రంలో ఎనివెటాక్ అటోల్‌వద్ద జరుగుతుంది. అసలు షెడ్యూలు ప్రకారం ఈ ప్రయోగం నేడు వలసింది గాని, వాతావరణం బాగులేనందున, వాయిదాపడిందని అంటున్నారు. ఇప్పుడు వాతావరణం మెరుగ్గా గానే, రాకెట్ వదలి పెడతారట.

# రష్యాలో మరొక హైడ్రోజన్ అస్త్ర ప్రయోగం

మాస్కో, అక్టోబరు 7

సోవియట్ యూనియన్‌లో నిన్న కొత్త హైడ్రోజన్ ఆయుధాన్ని ప్రయోగించినట్లు, టాస్ వార్తాసంస్థ నేడు ప్రకటించింది.

ఈ హైడ్రోజన్ ఆయుధాన్ని చాలా ఎత్తున పేల్చారు. అది చాలా శక్తివంతమైనదనికూడా టాస్ తెలియజేసింది.

అమెరికాకూడా నేడు నెవాడాలో మరొక అణ్వస్త్రాన్ని పేల్చింది. అమెరికా అణుశక్తి కమిషన్‌వారు ప్రస్తుతానికి జేయుచున్న కార్యక్రమంలో ఇది ఆఖరు ప్రయోగం.

## ఉపగ్రహం గురించి ఐరాస చర్చలలో ప్రస్తావన

న్యూయార్క్, అక్టోబరు 7

ఐరాసలో వివిధ ఉపసంఘాల చర్చలలో సోవియట్ ఉపగ్రహ ప్రయోగం గురించి ప్రతినిధులు ప్రస్తావించారు.

ఐరాస సాంఘిక సాంస్కృతిక సంఘంలో రుమేనియా ప్రతినిధి మిస్సీ మాలిటా మాట్లాడుతూ, మానవజాతి అభ్యుదయానికి తోడ్పడుతున్న రష్యన్ మేధస్సుకు నివాళులు అర్పించదలిచానన్నారు.

ఆ తర్వాత హంగరీ ప్రతినిధి జానోస్ పీటర్ మాట్లాడుతూ, మానవజాతి ముందున్న బృహదవకాశాలకు ఉపగ్రహం చిహ్నాలంటేచన్నారు. అపరిమితమైన భౌతికశక్తులు వున్నవి. సృజనాత్మక కార్యకలాపాలకు ఉపకరించే శక్తులను బయటికి తీసుకురావడమే ఇప్పుడు చేయవలసిన పని అని అన్నారు. అందుకు అంతర్జాతీయ సహకారం అవసరమని చెప్పారు.

సోవియట్ సాధించిన విజయం వల్ల కాబోయే ఉపసంఘంలో నిరస్త్రీకరణపై చర్చకు ఇతోధిక ప్రాముఖ్యం వుంటుందని, అన్నిపక్షాల జాత్యప్రతినిధులూ అంగీకరిస్తున్నారు.

## అర్థశాస్త్ర పరిశోధనకు ఎం. ఏ. అనర్సుడిగ్రీ

వాల్తేరు, అక్టోబరు 8

"మాడ్రన్ అండ్ క్లాసికల్ ఎనామిక్స్"పై థీసిస్ సమర్పించినందుకు శ్రీ ఎస్. అంబికాబాబుకు ఎం. ఏ. (ఆనర్సు) డిగ్రీ యివ్వాలని ఆంధ్ర యూనివర్సిటీవారు నిర్ణయించారు.

## గణితశాస్త్ర పరిశోధనకు ఎం ఏ. అనర్సు డిగ్రీ

"సమ ఫ్రాక్షన్స్ ఇన్ నంబర్ థియరీ అండ్ ఎనాలిసిస్" అనే విషయంపై థీసిస్ సమర్పించినందుకు శ్రీ కె. వి. రాజేశ్వరరావుకు ఎం. ఏ. (ఆనర్సు) డిగ్రీ ఇవ్వాలని నిర్ణయించారు.

# బర్లారిలో కన్పించిన కొత్తనక్షత్రం

బర్లారి, అక్టోబరు 7

'ఎర్ర' నక్షత్రికన్నా పెద్దదైన, ప్రకాశవంతమైన ఎర్రని నక్షత్రం వటికిపిడుగటి ఆకాశంలో దక్షిణదిశగా పయనించటం బర్లారిలోని చందలాది ప్రజలు నిన్నటి రాత్రి 7 గంటల సమయానికంటేముందే గమనించారు. ఆ నక్షత్రం చాలా ప్రత్యేకంగా అగుపించింది.

ఉత్తర కలకత్తాలోని ప్రజలు కొందరు ఈ నెల 5 సాయంకాలం 6-45 గంటలకు ప్రకాశవంతమైన పసుపు పచ్చని నక్షత్రం వంటి దానిని చూసినట్లు చెప్పుతున్నారు. ఆకాశంలో దక్షిణ దిశగా అది కన్పించిందని చెప్పుతున్నారు.

# ఆల్జీరియాలో ఫ్రెంచి విధానాలు

న్యూయార్క్, అక్టోబరు 8

ఇజ్రాయిల్ అవలంబిస్తున్న దురాక్రమణ విధానాల వల్లనే, అరబ్ నాయకులు ఎవరు సమాలోచనం చేసినా స్వీకరిస్తున్నారని, జోర్డాన్ ప్రతినిధి బర్జాయాకును యూ. ఎన్. హైకాల్ నేడు ఐరాసలో అసెంబ్లీలో చెప్పారు.

విదేశాలవారి ఆత్యాశలవల్ల ఓడిపోక, ఎమెరికాలో చిక్కులు కలుగుతున్నవని అంటూ, ఆల్జీరియాకు దక్షిణ ప్రాంతంలో గుర్రాక్రమణను ఆపివేయాలని కోరారు.

ఆల్జీరియాలో ఫ్రెంచి విధానాలను విమర్శిస్తూ, వాటివల్ల వినాశకర ఫలితాలు సంభవించినాయన్నారు. ఆల్జీరియా ఘటనలను ప్రపంచ ప్రజలు ఆశ్చర్య ఆగ్రహాలతో పరిశీలిస్తున్నారని చెప్పారు.

క్రూరమైన శిక్షలు ఆల్జీరియా ప్రజలను అణచి వేయుచున్నాయి. ఆల్జీరియా ప్రజలను అణచివేయడానికి అటంబాంటిక్ బాంబులు ఆయుధాలను వుపయోగించడం అరబ్బుల ఆగ్రహానికి కారణమవుతోందన్నారు. ఆల్జీరియా, ఫ్రాన్సులో అంతర్భాగమనే వాదనను వదలివేసి, ఆల్జీరియా ప్రజల హక్కులను గుర్తించాలని, ఆయన హెచ్చరించారు.

ఆల్జీరియాలో యుద్ధ విరమణకు ఐరాస ఉద్యోగు చేయాలి, ఫ్రెంచి సైనికులను ఉపసంహరింప జేయాలి, శాంతి భద్రతల స్థాపనకు ఐరాస సైనికులను పంపాలి, ఆల్జీరియాలో ఎన్నికల పర్యవేక్షణకు కమిటీ నియమించాలి అని ఆయన సూచించారు.

బల్గేరియా విదేశాంగ ఉపమంత్రి మిలోర్కొటర్‌బనావ్ మాట్లాడుతూ పశ్చిమాసియాలో ఆంగ్లో - ఫ్రెంచి ఆర్థికవర్గాల వారసులుగా, అమెరికా సూచనమేరకు ఇజ్రాయిల్ తమను పరిగణించుకుంటున్నదని అన్నారు.

తనకన్న శక్తివంతమైన పొరుగు దేశాలకు సిరియా ప్రమాదం తెచ్చిపెడుతున్నదంటూ, అమెరికా సిరియాపై పెద్దప్రచారం చేపడిందని ఆయన అన్నారు. పశ్చిమాసియా ప్రజలను ఒత్తిడిచేసే విధానాలకు స్వస్తి చెప్పాలి. అరబ్ ప్రజలను తమ వ్యవహారాలను తాము నిర్వహించుకోనివ్వండి అని అన్నారు.

AVAILABLE IN DIFFERENT MODELS
SOLD EVERYWHERE
Guaranteed
TOMMY PEN
MFD. BY: ASHOK TRADING Co.
133, PRINCESS ST, BOMBAY 2.

పెన్ను భద్రతకోసం
కేమెల్ ఇంక్
ఉపయోగించండి
కేమెల్ ప్రైవేట్ లిమిటెడ్.
బొంబాయి-16.
ఇంకు 1.0 ఔన్సు
TL CML.57.6

సంపాదకవర్గం: పుట్టపర్తి చంద్రశేఖరశాస్త్రి (అధ్యక్షులు), కాళ్లకూడ్ల రాజగోపాలరావు, ఏటూరి జలరావుమూర్తి ఎడిటర్ ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాళ్లకూడ్ల రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్స్ ప్రింటర్స్, విజయవాడ-2.